




PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి : 05 సంచిక : 125 పేజీలు : 8

సోమవారం13-10-2025 వెల : 5/-

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD







## కాంగ్రెస్‌కు ఓటేస్తే బుల్డోజర్లు వస్తాయి



- రేవంత్ సర్కారుపై కేటీఆర్ ఫైర్


-ఆరు గ్యారెంటీలు, ఇతర హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందన్న కేటీఆర్

-ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని పిలుపు

-బీజేపీ తెలంగాణకు పనికిరాని పార్టీ అని ఎద్దేవా

మిగతా 2లో

## బిహార్‌లో సీట్ల సర్దుబాటు




-చెరో 101 స్థానాల్లో బీజేపీ, జేడీయూ

-చిరాగ్ పాశ్వాన్ పార్టీకి 29 అసెంబ్లీ సీట్ల కేటాయింపు

-మాంఝీ, కుష్వాహా పార్టీలకు చెరో ఆరు స్థానాలు

పాట్నా (ప్రశ్న న్యూస్) బీహార్‌లో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అధికార జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీయే)లో సీట్ల పంపకాలపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. కూటమిలోని ప్రధాన

మిగతా 2లో

# ఎస్‌ఆర్‌ఎస్పీ 2కి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- తుంగతుర్తి సభలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నల్గొండకు గోదావరి జలాలు ఆయన చలవేనన్న సీఎం
- 24 గంటల్లోనే జీవో జారీ చేస్తామని వెల్లడి
- దామోదర్ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని హామీ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నల్గొండ జిల్లాలో గోదావరి నీళ్లు ప్రవహిస్తున్నాయంటే దాని క్రెడిట్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి దేనని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్సారెస్పీ-2 ప్రాజెక్టుకు ఆర్‌డీఆర్ (మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి) ఎస్సారెస్పీ 2గా నామకరణం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. మాజీ మంత్రి పేరును ఎస్సారెస్పీ 2కు పెట్టాలని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 24 గంటల్లో జీవో జారీ చేస్తామన్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంస్మరణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. 'రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణం తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు. ఆయన మరణం చాలా బాధాకరం, కానీ ఆయన జీవితం త్యాగానికి, నిబద్ధతకు, ప్రజాప్రేమకు నిలువెత్తు నిదర్శనం. ప్రజా జీవితంలో ఉన్నత స్థాయికి చేరినా ఆస్తుల కోసం కాదు, కార్యకర్తలు, పార్టీ కోసం పని చేశారు. నేటి కాలంలో ఒక్కసారి ప్రజా ప్రతినిధి అయినా కోట్లు కూడబెడతారు. కానీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాత్రం ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో వారసత్వంగా వచ్చిన వేలాది ఎకరాల భూములనూ త్యాగం చేశారు. ఆయన నిస్వార్థ రాజకీయానికి నిలువెత్తు నిదర్శనం. నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ జెండాను అగ్రస్థానంలో ఉంచారు. గోదావరి జలాలను ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు తీసుకురావడానికి ఆయన పోరాటం మరువలేనిది.

**ఎస్‌ఆర్‌ఎస్‌పీ ద్వారా గోదావరి జలాల పోరాటం**

ఎస్‌ఆర్‌ఎస్‌పీ ద్వారా గోదావరి నీళ్లను నల్గొండ జిల్లాకు తెచ్చే ప్రయత్నంలో దామన్న వహించిన పాత్ర కీలకం. అప్పటి చంద్రబాబు ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి ఎస్‌ఆర్‌ఎస్‌పీ స్టేజ్ 2 ప్రారంభానికి ఆయన ఎంతగానో కృషి చేశారు. సూర్యాపేట కేంద్రంగా పనిచేసినా, తుంగతుర్తి నియోజకవర్గంలోని కార్యకర్తలకు దామన్న పెద్ద అండగా నిలిచారు. ఆయన సేవల ఫలితంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ 50 వేల మెజారిటీతో గెలిచారు. ఆయనను "టైగర్ దామన్న"గా సంబోధించడం ఆయన త్యాగానికి, ధైర్యానికి ఇచ్చిన గుర్తింపు.

**కాంగ్రెస్‌తోనే చివరివరకూ జీవితం**

రాంరెడ్డి దామోదర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై అమితమైన ప్రేమతో జీవించారు. చివరి శ్వాస కూడా కాంగ్రెస్ జెండాతోనే విడిచారు. జోడెద్దుల్లా రాంరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రెడ్డి కలిసి కాంగ్రెస్ పార్టీని నల్గొండలో నిలబెట్టారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణంపై సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ తీవ్ర సంతాపం తెలియజేశారు. రాహుల్ గాంధీ స్వయంగా రాంరెడ్డి కుమారుడు సర్వోత్తంకు సంతాప లేఖ రాసి, భవిష్యత్తులో రాజకీయంగా కుటుంబానికి పూర్తి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

**ఎస్సారెస్పీ 2కు దామోదర్ రెడ్డి పేరు**

నల్గొండ జిల్లా కాంగ్రెస్ నేతల సూచన మేరకు ఎస్‌ఆర్‌ఎస్‌పీ స్టేజ్%-%2 ప్రాజెక్టుకు "ఆర్డీఆర్ ఎస్‌ఆర్‌ఎస్‌పీ" అని రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెట్టాలని నిర్ణయం తీసుకున్నాం. ఈ నిర్ణయానికి సంబంధించి 24 గంటల్లో జీవో కూడా జారీ చేస్తాం. రాంరెడ్డి దామోదర్ రెడ్డి లాంటి నాయకులు రాజకీయాల్లో అరుదు. వారు చిరకాలం ప్రజల హృదయాల్లో నిలిచిపోతారని రేవంత్ రెడ్డి అన్నారు.



## అర్ధరాత్రి ఆమె బయటకు ఎందుకు వచ్చింది.?

**గ్యాంగ్‌రేప్‌పై మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు**

కోల్కతా (ప్రశ్న న్యూస్)పశ్చిమ్ బెంగాల్‌లో మరో వైద్య విద్యార్థిని సామూహిక అత్యాచారానికి గురైన విషయం తెలిసిందే. దుర్గాపూర్‌లో ప్రయివేట్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ చదువుతోన్న 23 ఏళ్ల విద్యార్థిని శుక్రవారం రాత్రి తన స్నేహితుడితో ఉండగా ముగ్గురు యువకులు అతడ్ని బెదిరించి ఆమెను నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి అత్యాచారం చేశారు. ఈ ఘటనపై బెంగాల్‌తో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఘటనపై బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ తొలిసారి స్పందించారు. అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో ఆమె బయటకు ఎందుకు వెళ్లారని దీదీ ప్రశ్నించారు. ప్రయివేట్ కాలేజీల్లో విద్యార్థుల భద్రత పూర్తిగా యాజమాన్యాలే వహించాలని పరోక్షంగా స్పష్టం చేశారు. 'ఆమె ప్రయివేట్ మెడికల్ కాలేజీలో చదువుతోంది, ఆమె అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో బయటకు వెళ్తే దీనికి బాధ్యత ఎవరిది.?' అని నిలదీశారు. ఈ ఘటన దిగ్భ్రాంతికి గురిచేసిందన్న సీఎం మమత,

మిగతా 2లో



## ఏపీకి ఆర్థిక రాజధానిగా విశాఖపట్నం

-2047 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం

-ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ ప్రభుత్వ విధానమని స్పష్టీకరణ

-దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖకు రాక

2లో



## ఢిల్లీలోని ఎంబసీ మాదే

**తాలిబన్ జెండా ఎగరేసి ప్రకటించిన అఫ్ఘన్ మంత్రి**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత్‌లో పర్యటిస్తున్న ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ సంచలన ప్రకటన చేశారు. న్యూఢిల్లీలోని ఆఫ్ఘన్ రాయబార కార్యాలయం పూర్తిగా తమ నియంత్రణలోనే ఉందని స్పష్టం చేశారు. ఆదివారం ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తన ముందు, వెనుక ఇస్లామిక్ ఎమిరేట్ (తాలిబన్) జెండాను ఉంచి మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది. భారత్ ఇంకా అధికారికంగా

మిగతా 2లో



## ఆమనగల్లు రహదారికి మహర్దశ

**రెండు ప్రాంతాల మీదుగా గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు**

## నకిలీ మద్యం నిగ్గు తేల్చేందుకు 'సిట్'

**ఐపీఎస్ అధికారి జీవీజీ అశోక్ కుమార్ నేతృత్వంలో దర్యాప్తు**



2లో

## వెయ్యేండ్లు నిలిచేలా మేడారం అభివృద్ధి


**మహా జాతర లోపు అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం**



2లో

## బీసీ రిజర్వేషన్ల సాధనకే లక్ష్యంగా జేఏసీ ఏర్పాటు

చైర్మన్‌గా ఆర్.కృష్ణయ్య



2

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక

సోమవారం 13 అక్టోబర్2025

# అర్ధరాత్రి ఆమె బయటకు ఎందుకు వచ్చింది.?

బెంగాల్ పోలీసులు అవసరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రయివేట్ మెడికల్ కాలేజీలు తమ విద్యార్థుల భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని, రాత్రి సమయంలో వారు బయటకు వెళ్లే విషయంలో పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. 'విద్యార్థులను బయటకు రావడానికి అనుమతించవద్దు' అని బెనర్జీ అన్నారు. ఒడిశాలోని జలేశ్వర్‌కు చెందిన బాధిత యువతి, దుర్గాపూర్‌లోని ఐక్యూ సిటీ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ రెండో ఏడాది చదువుతోంది. శుక్రవారం రోజు రాత్రి ఆమె తన స్నేహితుడితో కలిసి క్యాంపస్ నుంచి బయటికి వెళ్లింది. క్యాంపస్ గేటుకు సమీపంలో వాళ్లు ఉండగానే గుర్తుతెలియని ముగ్గురు యువకులు వారిని అడ్డుకున్నారు. ఆమె స్నేహితుడ్ని బెదిరించి అక్కడి నుంచి పంపేశారు. అనంతరం ఆమెను నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి, సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమె మొబైల్ ఫోన్, పర్సులో ఉన్న రూ.5 వేల నగదును తీసుకుని పరారయ్యారు. ఈ ఘటనపై బాధితురాలు చెప్పిన వివరాలు ఆధారంగా ముగ్గురు అనుమానితులను బెంగాల్ పోలీసులు అరెస్ట్ చేశారు. గతేడాది కోల్‌కతా ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో పీజీ రెసిడెంట్ డాక్టర్ హత్యాచార ఘటన దేశం మొత్తాన్ని కుదిపేసిన సంగతి తెలిసిందే. అలాగే, ఈ ఏడాది జులైలో లో కస్బాలోని ఓ లా కాలేజీ ప్రాంగణంలో న్యాయ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగిన ఘటన తీవ్ర కలకలం రేపింది. తరుచూ బెంగాల్‌లో ఇటువంటి ఘటనలు ఆ రాష్ట్రంలో మహిళల భద్రతపై అనేక సందేహాలు లేవనెత్తుతున్నాయి. మహిళా ముఖ్యమంత్రి ఉన్నా రాష్ట్రంలో ఆడపిల్లలకు రక్షణ కరువైందని ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ముఖ్యంగా బీజేపీ, దీదీ సర్కారుపై ఒంటికాలితో లేస్తోంది. వచ్చే ఏడాది మార్చిలో బెంగాల్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనుండగా బీజేపీ తన ప్రచార అస్త్రంగా మలచుకునే ఉద్దేశంలో ఉంది.

# ఏపీకి ఆర్థిక రాజధానిగా విశాఖపట్నం

విశాఖపట్నం (ప్రశ్న న్యూస్) విశాఖపట్నం సిటీలో పలు కీలక ప్రాజెక్టుల ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. మొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్‌తో పాటు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు ఆదివారం ఉదయం నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ప్రముఖ డిజిటల్ ఐటీ సొల్యూషన్స్ ప్రొవైడర్ సిఫీ టెక్నాలజీస్ అనుబంధ సంస్థ సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖలో 50 మెగావాట్ల ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటు చేస్తోంది. సిఫీ టెక్నాలజీస్ నాస్‌డాక్‌లో నమోదైన కంపెనీ. సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ దాదాపు రూ.1,500 కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసి అభివృద్ధి చేయనుంది. ఈ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుతో గ్లోబల్ డిజిటల్ గేట్‌వేగా విశాఖపట్నం నగరం మారుతుందని నారా లోకేష్ ధీమా వ్యక్తంచేశారు. ఈ డేటా సెంటర్ ఏర్పాటుతో వెయ్యి మంది యువతకు ఉద్యోగాలు, ఉపాధి లభించనుందని ప్రభుత్వం తెలిపింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ 1990 దశకంలో హైదరాబాద్ నగరానికి ఐటీ కంపెనీలు రావడానికి ఎలాంటి పరిస్థితులు కల్పించారో.. ఇప్పుడు విశాఖ నగరానికి ఐటీ కంపెనీలు రావడానికి చంద్రబాబు అలాంటి ప్రయత్నాలు చేస్తున్నారు. సైబర్ టవర్ తో పలు కంపెనీలు హైదరాబాద్ కు వచ్చాయి. హైదరాబాద్ 30 ఏళ్లలో ఎంత అభివృద్ధి చెందిందో కేవలం 10 ఏళ్ల కాలంలోనే విశాఖను అదే స్థాయిలో అభివృద్ధి చేస్తాం. ఇతర రాష్ట్రాలతో కాదు, ఇతర దేశాలతో ఏపీ పోటీ పడుతుంది. నేడు విశాఖకు ఐటీ కంపెనీలు, డేటా సెంటర్ల ఏర్పాటుకు రావడానికి ఎంతో మంది కృషి చేశారు. భవిష్యత్తులో మరిన్ని కంపెనీలు ఇక్కడికి వచ్చి ఇన్వెస్ట్ చేస్తాయి, తద్వారా లక్షల మంది ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయని' నారా లోకేష్ ధీమా వ్యక్తం చేశారు.

**2047 నాటికి జీవీఎంసీ 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీ**

విశాఖ వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం. 2047 నాటికి విశాఖపట్నం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారుతుంది. ఇది మా అజెండా. ప్రతి రాష్ట్రానికి ఒకే రాజధాని ఉంటుంది. కానీ అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి. మేం పోటీ చేసిన స్థానాల్లో 94 శాతం సీట్లు నెగ్గాం. 2019లో మేం చాలా చోట్ల ఓడినా విశాఖలో మాత్రం మేం నెగ్గాం. 2014లో ఎన్డీయే కూటమినెగ్గింది. చంద్రబాబు సీఎం అయ్యాక వెంటనే హుదూద్ తుఫాన్ వచ్చి, విశాఖ మొత్తం నాశనం అయింది. కానీ చంద్రబాబు నాయుడు ఉన్నారని విశాఖ ప్రజల్లో నమ్మకం కనిపించింది. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల్లో 50 శాతం విశాఖకే వచ్చాయి.

**సూపర్ సిక్స్ ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు**

సూపర్ సిక్స్ హామీ ప్రకారం రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. అందులో కేవలం విశాఖలోనే 5 లక్షల ఐటీ ఉద్యోగాలు కల్పిస్తామని ఐటీ శాఖ మంత్రిగా హామీ ఇస్తున్నాను. టీసీఎస్ కంపెనీకి 99 పైసలకు భూమి ఇచ్చారని విమర్శించారు. కొందరు రాజకీయం చేసి కోర్టుకు వెళ్లారు. కానీ మేం చేసిన చర్యలతో గూగుల్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ లాంటి చాలా కంపెనీలు విశాఖకు వస్తున్నాయి. ప్రభుత్వ పరంగా అవసరమైన పాలసీలు తీసుకొచ్చాం.

**ఇది కేవలం డబుల్ ఇంజిన్ సర్కార్ మాత్రమే కాదు**

ఏపీలో ఉన్నది కేవలం డబుల్ ఇంజిన్ సర్కార్ మాత్రమేకాదు. బుల్లెట్ ట్రైన్ మీద ఉన్న డబుల్ ఇంజిన్ సర్కార్. రెండు డబుల్ ఇంజిన్లు బుల్లెట్ ట్రైన్ వేగంతో వెళ్తుంటే ఇలా ఉంటుంది. ఒకేచోట 3 లక్షల మంది యోగా చేసి విశాఖలో రికార్డులు నెలకొల్పాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకున్నాం. కేంద్రం రూ.11 వేల కోట్లు ప్రకటిస్తే ఏపీప్రభుత్వం రూ.3 వేల కోట్లుతో చర్యలు చేపట్టింది. విశాఖ స్టీల్ ప్లాంటును లాభాల బాట పట్టించి పరుగులు పెట్టిస్తాం. వచ్చే 3 నెలల్లో విశాఖలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు, కొత్త కంపెనీలు, పెట్టుబడులు వస్తాయన్నారు నారా లోకేష్.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే బుల్డోజర్లు వస్తాయి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల వేడి రాజుకుంటున్న వేళ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి చిహ్నమైన 'కారు' గుర్తుకు ఓటేస్తారో, లేక విధ్వంసానికి ప్రతీకగా మారిన 'బుల్డోజర్'ను ఎంచుకుంటారో తేల్చుకోవాలని సూటిగా ప్రశ్నించారు. ఈ ఉప ఎన్నిక ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో షేక్‌పేట్ డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు చెర్క మహేశ్ తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

**పేదల ఇళ్లపై బుల్డోజర్ల దాడి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో హైదరాబాద్‌లోని పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడుపుతున్నారని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. కోర్టు ఉత్తర్వులు, చట్టబద్ధమైన పత్రాలు ఉన్నప్పటికీ, వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా గరీబుల నివాసాలను కూల్చివేస్తున్నారని ధ్వజమెత్తారు. "కాంగ్రెస్‌కు ఓటేస్తే అభివృద్ధి జరగదు, బుల్డోజర్లు మాత్రమే వస్తాయి. ప్రజలు ఈ విషయాన్ని స్పష్టంగా గ్రహించాలి" అని ఆయన హెచ్చరించారు. రెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పెట్టలేదని, ఒక్క ఇల్లు కూడా కట్టలేదని విమర్శించారు. అభివృద్ధిని గాలికి వదిలేసి, రాష్ట్రాన్ని రూ. 2.80 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించారు.

**హామీలన్నీ మోసమే**

ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. నెలకు రూ. 4 వేల పెన్షన్ వంటి హామీలు అమలు కావాలంటే, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడించడమే మార్గమని అన్నారు. "ఈ ఎన్నికలో అధికార పార్టీ ఓడిపోతేనే వారికి భయం పుట్టి హామీలను అమలు చేస్తారు. ఒకవేళ పొరపాటున గెలిపిస్తే, మనం ఎన్ని మోసాలు చేసినా ప్రజలు ఏమీ చేయలేరనే ధీమాతో ఉంటారు" అని వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్లు, అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ పదవి, ముస్లింలకు ఖబరస్థాన్ స్థలం వంటి విషయాల్లోనూ కాంగ్రెస్ మోసపూరితంగా వ్యవహరించిందని దుయ్యబట్టారు. "ప్రజలను తెలిసి తెలిసి మోసం చేయడమే రేవంత్ రెడ్డి నైజం. గతంలో 'మోసం చేసే వాళ్లనే ప్రజలు నమ్ముతారు' అని ఆయనే స్వయంగా చెప్పారు" అని కేటీఆర్ గుర్తుచేశారు.

**బీజేపీపైనా విమర్శలు**

ఈ సందర్భంగా బీజేపీపైనా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. బీజేపీ తెలంగాణ రాష్ట్రానికి ఏమాత్రం పనికిరాని పార్టీ అని, కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేయడం అంటే ఆ ఓటును మోరీలో వేసినట్లేనని ఆయన ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఓటుకు రూ. 10,000 పంచి గెలవాలని చూస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ నగరం తిరిగి అభివృద్ధి పథంలో పయనించాలంటే కేసీఆర్ నాయకత్వం మళ్లీ రావాలని, అందుకు జూబ్లీహిల్స్ నుంచే నాంది పలకాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. రెండేళ్లుగా కేసీఆర్‌ను తిట్టడం మినహా రేవంత్ రెడ్డి ప్రజలకు చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు.

# వెయ్యేండ్లు నిలిచేలా మేడారం అభివృద్ధి

**-మహా జాతర లోపు అభివృద్ధి**

**పనులు పూర్తీ చేస్తాం**

వరంగల్ (ప్రశ్న న్యూస్)ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలోని సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా సమ్మక్క, సారలమ్మ తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. మేడారం అభివృద్ధి పనులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో, ఆ పనులు వేగంగా సాగి, రాబోయే మేడారం మహా జాతరకు ముందు పూర్తి అయ్యే విధంగా చూడాలని తల్లులను ప్రార్థించారు. జాతర సమయంలో లక్షలాది మంది భక్తులు విచ్చేసే ఈ ప్రాంతంలో సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తల్లుల దీవెనలతో మేడారం అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తవుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులకు ముక్కులు చెల్లించుకున్న అనంతరం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు.

"మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనుల కోసం సీఎం రేవంత్ రెడ్డి పెద్ద ఎత్తున నిధులు కేటాయించారు. గద్దెల ప్రాంగణాన్ని విస్తరించి, అద్భుతంగా ఆలయాన్ని అభివృద్ధి చేసి భక్తులకు ఎంత మెరుగైన దర్శనాన్ని, సదుపాయాలను కల్పించాలన్న ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు. సీఎం ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి.

వారం క్రితమే మేడారం అభివృద్ధి పనులు మొదలయ్యాయి. జాతర రాకముందే పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకుంటున్నారు" అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

"సమ్మక్క- సారలమ్మ దేవతల మీద రోజురోజుకూ భక్తుల విశ్వాసం పెరుగుతోంది. దీంతో భక్తులు పెద్ద ఎత్తున వస్తున్నారు. మేడారం మహా జాతర ఏర్పాట్లు ఇప్పటికే మొదలయ్యాయి. మేడారం పనులు శరవేగంగా సాగుతున్నాయి. భక్తులకు ఎక్కడ అసౌకర్యం కలగకుండా నిర్మాణ పనులు కొనసాగిస్తున్నాం. గుడి అభివృద్ధిలో నాకు భాగస్వామ్యం దక్కడం నా అదృష్టం. సీఎంతోపాటు, జిల్లా ఇంచార్జ్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎండోమెంట్ మినిస్టర్ కొండా సురేఖ, ట్రైబల్ మినిస్టర్ అడ్లూరి లక్ష్మణ్ కు ధన్యవాదాలు. ప్రతి దశలో పూజారులను సంప్రదిస్తూ పనులు కొనసాగిస్తున్నాం" అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

"గుడి నిర్మాణంలో ఆదివాసుల చరిత్ర, సమ్మక్క సారలమ్మ గోవిందరాజు పగిడిద్దరాజుల కుటుంబాల చరిత్ర, వారి త్యాగాలు, పూజారుల వంశ చరిత్ర ను భవిష్యత్తు తరాలకు అందించేలా అభివృద్ధి పనులు చేస్తున్నాం. ఈ జన్మకు ఇదో గొప్ప అవకాశంగా భావిస్తున్నాం. ఎవరెన్ని విమర్శలు చేసినా వెయ్యేండ్లు నిలిచేలా మేడారాన్ని అభివృద్ధి చేస్తాం. నాకు జన్మనిచ్చింది సమ్మక్క సమ్మయ్య. కానీ నాకు పునర్జన్మ ఇచ్చింది సమ్మక, సారలమ్మ, పగిడిద్ద గోవిందరాజులు. నన్న ఈ స్థాయికి తీసుకొచ్చింది. సమ్మక సారలమ్మ, ములుగు ప్రాంత ప్రజలు. కాబట్టి తల్లుల సేవలో ప్రజాసేవలో ఎల్లప్పుడు ఉంటాం. తల్లుల గొప్ప కీర్తిని కొంచెం కూడా తగ్గకుండా ముందుకు తీసుకెళ్తాం. ఈ చిన్న సమస్య లేకుండా గుడి నిర్మాణాన్ని పూర్తి చేస్తాం" అని మంత్రి సీతక్క తెలిపారు.

# ఢిల్లీలోని ఎంబసీ మాదే

తాలిబన్ ప్రభుత్వాన్ని గుర్తించనప్పటికీ, ఎంబసీలో పాత జెండానే కొనసాగుతున్నప్పటికీ ఆయన ఈ ప్రకటన చేయడం గమనార్హం. "ఇది మా జెండా. దీని నీడలోనే మేం జిహాద్ చేశాం. ఈ ఎంబసీ నూటికి నూరు శాతం మాదే. ఇక్కడ పనిచేస్తున్న వారంతా మాతోనే ఉన్నారు" అని ముత్తాఖీ ఒక ప్రశ్నకు బదులిస్తూ తేల్చి చెప్పారు. గతంలో మహిళా జర్నలిస్టులను అనుమతించలేదని విమర్శలు రావడంతో, ఈసారి ఆదివారం నాటి సమావేశానికి మహిళా జర్నలిస్టులతో సహా పెద్ద సంఖ్యలో మీడియా ప్రతినిధులను అనుమతించారు.

**భారత్‌తో ఫలవంతమైన చర్చలు**

భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో జరిపిన చర్చలు ఫలవంతంగా, నిర్మాణాత్మకంగా సాగాయని ముత్తాఖీ తెలిపారు. "వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, ఆరోగ్యం, విమాన సర్వీసులు, అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చించాం. వాణిజ్య వీసాలు, విద్యార్థుల మార్పిడి, ఆగిపోయిన పనులను తిరిగి ప్రారంభించేందుకు భారత్ సంసిద్ధత వ్యక్తం చేసింది" అని ఆయన వివరించారు. కాబూల్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని అప్‌గ్రేడ్ చేసేందుకు కూడా భారత్ నిర్ణయించిందని ఆయన వెల్లడించారు. ఢిల్లీ-కాబూల్, ముంబై-కందహార్, అమృత్‌సర్-ఆఫ్ఘనిస్థాన్ మధ్య కొత్త విమాన సర్వీసులను ప్రారంభించే ప్రణాళికలను ముత్తాఖీ ప్రకటించారు. ఇరు దేశాల మధ్య ఉమ్మడి వాణిజ్య కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు, ఖనిజాలు, వ్యవసాయం, క్రీడల రంగాల్లో సహకారంపై కూడా చర్చలు జరిపినట్లు తెలిపారు. ఆఫ్ఘన్ సరుకుల కోసం అటారీ-వాఘా సరిహద్దును తెరవాలని భారత్‌ను కోరినట్లు ఆయన ధృవీకరించారు.

**మహిళల విద్య, పాకిస్థాన్‌పై వ్యాఖ్యలు**

మహిళల హక్కులపై అడిగిన ప్రశ్నకు, "ఇస్లాంలో స్త్రీ, పురుషులు అనే తేడా లేకుండా అందరి హక్కులకు రక్షణ ఉంది. మేం విద్యకు వ్యతిరేకం కాదు. విద్య హరామ్ కాదు" అని ముత్తాఖీ అన్నారు. ఆఫ్ఘనిస్థాన్‌లో బాలికలతో సహా కోటి మందికి పైగా విద్యార్థులు పాఠశాలలకు వెళు తున్నారని, కేవలం కొన్ని నిర్దిష్ట ప్రాంతాల్లోనే ఆంక్షలున్నాయని పేర్కొన్నారు. పాకిస్థాన్ విషయంలో ముత్తాఖీ కఠిన స్వరంతో మాట్లాడారు. "మేం శాంతియుత సంబంధాలనే కోరుకుంటాం. కానీ సంబంధాలు దెబ్బతింటే, భద్రతను ఎలా కాపాడుకోవాలో మాకు కూడా తెలుసు" అని హెచ్చరించారు. ఆఫ్ఘనిస్థాన్‌ను నిందించే బదులు పాకిస్థాన్ తమ చెక్‌పోస్టులను అదుపులో పెట్టుకోవాలని సూచించారు. తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులు తమ గడ్డపై లేరని ఆయన స్పష్టం చేశారు.

## నకిలీ మద్యం నిగ్గు తేల్చేందుకు 'సిట్'

అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో తీవ్ర కలకలం సృష్టిస్తున్న ములకలచెరువు నకిలీ మద్యం వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. ఈ కేసును సమగ్రంగా దర్యాప్తు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి, ఏలూరు రేంజి ఐజీ జీవీజీ అశోక్ కుమార్ ఈ బృందానికి నేతృత్వం వహిస్తారని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈరోజు మీడియా సమావేశంలో నకిలీ మద్యాన్ని గుర్తించేందుకు రూపొందించిన ఒక ప్రత్యేక యాప్‌ను ఆవిష్కరించిన అనంతరం చంద్రబాబు ఈ కీలక ప్రకటన చేశారు. సిట్ సభ్యులుగా ఐపీఎస్ అధికారులు రాహుల్ దేవ్ శర్మ (ఎక్సైజ్ శాఖ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్), కె. చక్రవర్తి (సీఐడీ ఎస్పీ), మల్లికా గార్గ్ (ఆర్టీజీఎస్)లను నియమించినట్టు తెలిపారు. వీరితో పాటు ఎక్సైజ్ శాఖ నుంచి ఈ అంశంపై పూర్తి అవగాహన ఉన్న ఒక నిపుణుడిని కూడా బృందంలో చేర్చుతామని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కొన్ని సంచలన వ్యాఖ్యలు చేశారు. నకిలీ మద్యం కేసులో దిగ్భ్రాంతికి గురిచేసే నిజాలు ఉన్నాయని, వాటిని త్వరలోనే బయటపెడతామని అన్నారు. "ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారు ఆఫ్రికాలో నేర్చుకుని ఇక్కడ అమలు చేస్తున్నారు" అని చంద్రబాబు ఆరోపించారు. ఈ వ్యవహారం వెనుక ఉన్న సూత్రధారులను, వారి కార్యకలాపాలను పూర్తిగా వెలికితీసేందుకే సిట్ దర్యాప్తుకు ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు.

## బిహార్‌లో సీట్ల సర్దుబాటు

భాగస్వాములైన బీజేపీ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్-యునైటెడ్ (జేడీయూ) చెరో 101 స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయించాయి. ఈ మేరకు ఆదివారం కూటమి నేతల మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. బీహార్ అసెంబ్లీలో మొత్తం 243 సీట్లు ఉన్నాయి. మిగిలిన స్థానాలను ఇతర మిత్రపక్షాలకు కేటాయించారు. ఇందులో భాగంగా, చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ-రామ్ విలాస్ (ఎల్‌జేపీ-ఆర్‌వీ)కు 29 సీట్లు దక్కాయి. అలాగే, జితన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం), ఉపేంద్ర కుష్వాహాకు చెందిన రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం) పార్టీలకు చెరో ఆరు స్థానాలు కేటాయించినట్లు ఎన్డీయే నేతలు వెల్లడించారు. పాట్నా, ఢిల్లీలలో సుదీర్ఘ చర్చల అనంతరం కుదిరిన ఈ ఒప్పందం వివరాలను ఎన్డీయే అగ్రనేతలు సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఉమ్మడిగా ప్రకటించారు. బీహార్ బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జ్ వినోద్ తావ్డే, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ విషయాన్ని అధికారికంగా ధృవీకరించారు. ఎంతో సామరస్య వాతావరణంలో సీట్ల పంపకాలు పూర్తయ్యాయని, కూటమి ఐక్యంగా ఎన్నికల బరిలోకి దిగుతోందని వారు తెలిపారు. ఈ ఒప్పందంపై మిత్రపక్షాల నేతలు హర్షం వ్యక్తం చేశారు. "లోక్‌సభ ఎన్నికల్లో మాకు ఒక సీటు ఇచ్చారు, ఇప్పుడు ఆరు సీట్లు కేటాయించడం సంతోషంగా ఉంది" అని జితన్ రామ్ మాంఝీ అన్నారు. మరోవైపు, ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన ఐదు స్థానాల్లోనూ గెలిచి సత్తా చాటిన చిరాగ్ పాశ్వాన్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా 29 సీట్లు దక్కడం గమనార్హం. ఈ సీట్ల పంపకాలతో ఎన్డీయే కుటుంబం ఐక్యంగా ఉందని, నితీశ్ కుమార్ నేతృత్వంలో తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని చిరాగ్ పాశ్వాన్ ధీమా వ్యక్తం చేశారు. సీట్ల సర్దుబాటు పూర్తి కావడంతో, నితీశ్ కుమార్ నాయకత్వంలో బీహార్‌లో మరోసారి అధికారాన్ని నిలబెట్టుకోవడమే లక్ష్యంగా ఎన్డీయే కూటమి సమష్టిగా ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతోంది.

## బీసీ రిజర్వేషన్ల సాధనకే లక్ష్యంగా జేఏసీ ఏర్పాటు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యం ఐక్యంగా పోరాడానికి బీసీ సంఘాలన్నీ జేఏసీగా ఏర్పడ్డాయి. ఈ క్రమంలోనే అక్టోబర్ 14న తలపెట్టిన తెలంగాణ బంద్ కూడా తాత్కాలికంగా వాయిదా పడింది. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోపై హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, బీజేపీ ఎంపీ ఆర్ కృష్ణయ్య అక్టోబర్ 14న తెలంగాణ వ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు, సంఘాలు మద్దతు ఇవ్వాలని ఆర్ కృష్ణయ్య కోరారు. బీసీ రిజర్వేషన్లపై స్టే విధిస్తూ హైకోర్టు వెలువరించి నిర్ణయాన్ని విమర్శించారు. ఇది సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత స్టే విధించడం చరిత్రలో మొదటిసారి అని ఇది బీసీలకు తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు.

అలాగే ఆర్ కృష్ణయ్యతో పాటు కొందరు బీసీ నాయకులు శనివారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిశారు. బీసీ రిజర్వేషన్ల పెంపునకు మద్దతుగా చేపడుతున్న నిరసనకు సపోర్టు ఇవ్వాలని కిషన్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర బంద్‌కు బీజేపీ మద్దతు కోరుతూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిశానని చెప్పారు. పార్టీతో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారని అన్నారు. ఈ నిరసనకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అయితే తాజాగా రాష్ట్రంలోని బీసీ సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా "తెలంగాణ బీసీ జేఏసీ" ఏర్పాటు అయింది. ఈ మేరకు హైదరాబాద్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. బీసీ జేఏసీ చైర్మన్‌గా ఆర్.కృష్ణయ్య, వైస్ చైర్మన్‌గా వీజీ నారగోనిలు నియమితులయ్యారు. బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్‌గా జాజుల శ్రీనివాస్ గౌడ్, కో చైర్మన్‌లుగా రాజారాం యాదవ్, దాసు సురేశ్, మీడియా కోఆర్డినేటర్ గుజ్జ క్రిష్ణ నియమితులయ్యారు. అలాగే ఈ నెల 14న తలపెట్టిన బీసీ సంఘాల బంద్ ను ఈ నెల 18కి వాయిదా వేశారు. ఇక, తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో తాము జోక్యం చేసుకోలేదని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు వీలుగా జారీ చేసిన జీవో నంబర్ 9పై స్టే విధించినట్టుగా హైకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా ఎన్నికలు నిర్వహించుకోవచ్చని సూచించింది. అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందుకు సాగాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే హైకోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులకు సంబంధించిన మంత్రులు, ఉన్నతాధికారులు, న్యాయ నిపుణులతో సీఎం రేవంత్ రెడ్డి అన్ని అంశాలను చర్చించిన తర్వాత సుప్రీంను ఆశ్రయించాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది.

## అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులు ఎంత ఖర్చు చేయొచ్చు? రూల్స్ ఏమిటి? ఈసీ గీత దాటితే ఏమవుతుంది?

ఎన్నికలు అనగానే ధన ప్రవాహం గురించి ప్రధాన చర్చ జరుగుతుంది. రాజకీయ పార్టీల అభ్యర్థులు పెట్టే ఖర్చుల వ్యవహారం హాట్ టాపిక్‌గా మారుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులు గరిష్ఠంగా ఎంత ఖర్చు చేయొచ్చు? ఏయే అవసరాల కోసం డబ్బును వెచ్చించాలి? ఖర్చు చేయకూడని కేటగిరీలు ఏమిటి? ప్రచార సామగ్రి, ర్యాలీ ఖర్చులకు రేట్లను కేంద్ర ఎన్నికల సంఘమే డిసైడ్ చేస్తుందా? ఖర్చుల విషయంలో ఈసీ గీసిన గీతను అభ్యర్థి దాటితే ఏమవుతుంది? బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి (సీఈఓ) వినోద్ సింగ్ గుంజియాల్ ఈ అంశాలతో ముడిపడిన విలువైన సమాచారాన్ని ఈటీవీ భారత్‌కు వివరించారు. దాన్ని మనమూ తెలుసుకుందాం. అవగాహన పెంచుకుందాం.

గ్రామపంచాయతీ ఎన్నికల నుంచి లోక్‌సభ, శాసనసభ ఎన్నికల దాకా ప్రతీచోటా అభ్యర్థుల ప్రచారానికి డబ్బు అత్యవసరం. డబ్బును ఖర్చు చేయగలిగే అభ్యర్థులు ముమ్మర ప్రచారం ద్వారా ఓటర్లను ఎక్కువగా ప్రభావితం చేస్తారు. ఈక్రమంలో వారు సభలు, ర్యాలీలు, ప్రచార యాత్రలు నిర్వహిస్తుంటారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుస్తుంటారు. ప్రచారం కోసం పోస్టర్లు, బ్యానర్లు, వాహనాలు, పత్రికా ప్రకటనలు, టీవీ ప్రకటనలు, యూట్యూబ్ యాడ్స్‌ను వినియోగిస్తుంటారు. ఇవన్నీ చేయాలంటే చేతినిండా డబ్బులు ఉండాలి. ఈ ఖర్చుల వివరాలన్నీ నోట్ చేసి జిల్లా స్థాయిలోని ఎన్నికల అధికారులకు నిర్ణీత గడువులోగా అభ్యర్థులు సమర్పించాల్సి ఉంటుందని బిహార్ రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి (సీఈఓ) వినోద్ సింగ్ గుంజియాల్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీల అభ్యర్థుల ఖర్చులను పర్యవేక్షించడానికి జిల్లాస్థాయిలో 'వ్యయ పర్యవేక్షక విభాగాలు' ఉంటాయని, ఇవి ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో పనిచేస్తాయన్నారు. వీటికి తోడుగా ఎన్నికల సంఘానికి సొంత మీడియా సెల్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ ఉంటాయని ఆయన చెప్పారు.

అసెంబ్లీ ఎన్నికల్లో ఏ అభ్యర్థికైనా గరిష్ఠ వ్యయ పరిమితి రూ.40 లక్షలు ఉంటుందని, లోక్‌సభ ఎన్నికల్లో ఈ పరిమితి రూ.95 లక్షలని వెల్లడించారు. ఎన్నికల ప్రచార ఖర్చుల విషయంలో అభ్యర్థుల మధ్య తారతమ్యాలు లేకుండా చూసేందుకు ఈ పరిమితిని అమలు చేస్తామని వినోద్ సింగ్ గుంజియాల్ వివరించారు. అసెంబ్లీ ఎన్నికల ఖర్చులు, ప్రచార కార్యక్రమాల విషయంలో అభ్యర్థులు తప్పకుండా పాటించాల్సిన పలు అంశాలను బిహార్ రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి (సీఈఓ) వినోద్ సింగ్ గుంజియాల్ తెలియజేశారు. అవేంటో చూద్దాం. అభ్యర్థులంతా తాము చేపట్టబోయే ఎన్నికల ప్రచార కార్యక్రమాల సమాచారాన్ని జిల్లాస్థాయిలోని ఎన్నికల సంఘం ఉన్నతాధికారులకు ముందస్తుగా తెలియజేయాలి. ఎన్నికల సంఘం మీడియా టీమ్ ఆయా కార్యక్రమాలకు హాజరై, వాటి సమాచారాన్ని నమోదు చేస్తుంది. ప్రచార సామగ్రి, సభలు, సమావేశాలు, ర్యాలీల ఖర్చులకు సంబంధించి ఎన్నికల సంఘం నిర్దిష్ట ధరల జాబితాను విడుదల చేస్తుంది. దాన్ని అభ్యర్థులంతా తు.చ తప్పకుండా ఫాలో కావాలి.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
సోమవారం 13 అక్టోబర్2025

## నాగారం మున్సిపల్ పరిధిలో జోరుగా అక్రమ షెడ్ల నిర్మాణం

### రాంపల్లి శివార్లోఅక్రమ నిర్మాణాలు

### జరుగుతున్నా కమిషనర్ చర్యలు శూన్యం



నాగారం(ప్రశ్నన్యూస్)మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపల్ పరిధిలో జోరుగా అక్రమ షెడ్ల నిర్మాణం జరుగుతున్న చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు.నాగారం టౌన్ ప్లానింగ్ అధికారులు, చైన్మెన్లు కలిసి కమిష్నర్ అండదండలతో యదేచ్ఛగా దోచుకుంటున్నారు ఎక్కడైనా అక్రమ షెడ్డు నిర్మాణం జరిగితే టౌన్ ప్లానింగ్ విభాగం నుండి కిందిస్తాయి ఉద్యోగి అక్కడకి వెళ్లి నిర్మాణం నిల్పివేస్తారు సదర్ యజమాని కమిష్నర్ లేదా టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ తో సెటిల్మెంట్ చేసుకున్న తరువాత ఎవ్వరికి ఎంత అని సెటిల్మెంట్ అయిన తరువాత ఆ షెడ్డు నిర్మాణం పూర్తవుతుంది.ఇదే తంతుగా నిత్యం కొనసాగుతుంది.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు నాగారం మున్సిపల్ లో జరుగుతున్న అవినీతి పై ద్రుష్టి సారించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## పోలియో రెండు

## చుక్కలు పిల్లల ఆరోగ్యానికి రక్ష



నాగారం (ప్రశ్న న్యూస్)పిల్లలకు ప్రతీసారి రెండు చుక్కలు పోలియోపై నిరంతరాయంగా విజయం అప్పుడే పుట్టిన పసి కందు నుండి ఐదు సంవత్సరాల వయస్సు చిన్నారులకు విజయ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన పోలియో చుక్కలు పంపిణి కార్యక్రమం లోనాగారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని పిల్లకు పోలియో చుక్కలు వేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పసి పిల్లల నుండి 5సంవత్సరాల వయస్సు వరకు ప్రతి ఒక్క బిడ్డకు తల్లి తండ్రులు తప్పనిసరిగా పల్స్ పోలియో డ్రాప్స్ అందించి భవిషత్తులో పోలియో మహమ్మారినీ ధరి చేరకుండా శాశ్వతంగా తరిమికొట్టాలని పిలునిచ్చారు. పోలియో మహమ్మారి వలన ఎంతోమంది వికలాంగులు అయ్యారని అలాంటి పరిస్థితి మళ్లీ రాకుండా ఉండాలంటే ప్రతి తల్లిదండ్రులు రెండు పోలియో చుక్కలు వేయించాలని ఇది పసిపిల్లలకు తప్పనిసరి అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. మన పిల్లల భవిష్యత్తు మనమే దగ్గర ఉండి చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులు పైన ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్ జి.సబిత, బిల్ కలెక్టర్,సబితా, అంగన్వాడీ టీచర్ రజనీ,సారా యాదగిరి ముదిరాజ్,కొత్త నీకేష్ రెడ్డి,శివాని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బి సి రిజర్వేషన్ల పై తెలంగాణ ఉద్యమ స్పూర్తితో ఉద్యమించాలి

### తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి

### టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర



సికింద్రాబాద్(ప్రశ్న న్యూస్ )పద్మరావునగర్ లో బి సి రిజర్వేషన్ల అంశం పై తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచు తెలంగాణలో బి సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టాన్ని 9 వ షెడ్యూల్ లో చేర్చే వరకు తెలంగాణ ఉద్యమ స్పూర్తితో అన్ని రాజకీయ పార్టీలు ఒకరి పై ఒకరు ఆరోపణలు చేసుకోవడం మాని రాజకీయాలకు అతీతంగా అఖిలపక్ష బృందంగా ఏర్పడి బి సి రిజర్వేషన్లు రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్ లో చేర్చే వరకు దేశ వ్యాప్తంగా ఐక్య ఉద్యమాలు చేయాలన్నారు

### పారదర్శకంగా కాంగ్రెస్ కమిటీల ఎన్నికలు

### ఏఐసీసీ పరిశీలకురాలు అంజలి అంబార్కర్



మేడ్చల్( ప్రశ్న న్యూస్) పారదర్శకంగా కాంగ్రెస్ కమిటీల ఎన్నికలు జరుగుతాయని ఏ ఐ సి సి పరిశీలకురాలు అంజలి అంబాకర్ తెలిపారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో డిసిసి అధ్యక్ష పదవి ఎన్నిక సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన ఆమె ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలను గుజరాత్ లో ప్రారంభించి రాజస్థాన్, మధ్యప్రదేశ్, హర్యానా మీదుగా కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా అన్ని వ్యవస్థలను పటిష్టం చేస్తున్నామన్నారు. పారదర్శక ఎన్నిక కోసం అన్ని వర్గాల స్థాయి కార్యకర్తల నుండి వివరాలు సేకరించడం జరిగింది. మండల, బ్లాక్, జిల్లాస్థాయిలో కార్యకర్తల అభిప్రాయాలు సేకరించి అధిష్టానానికి అందచేస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలు, నాయకుల అభిప్రాయం మేరకే ఎంపిక చేయాలని ఏఐసీసీ ఆదేశాల ప్రకారం నియామకం చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడి సూచనల మేరకు నియామకాలు ఉంటాయని తెలిపారు. పార్టీలో పని చేసే నాయకులకు సముచిత ప్రాధాన్యత లభిస్తుంది. ఈనెల 22న ఏఐసీసీకి నివేదిక సమర్పించిన నమ్మని పేర్కొన్నారు.

# దేశ రక్షకులు స్వయంసేవక్ సంఘ్ కార్యకర్తలు

**- దేశ సంస్కృతి సంప్రదాయాలకు కేంద్ర బిందువు ఆర్ఎస్ఎస్**

**-మంథనిలో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు**

**- ఆరు జిల్లాల సహాయ వ్యవస్థాపకులు మురళి**



మంథని ( ప్రశ్న న్యూస్)రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకర్తలు దేశ రక్షణ పట్ల, సంస్కృతి సాంప్రదాయాలకు కేంద్ర బిందువుగా అచంచల దీక్షతో ముందుకు వెలుతున్నారని ఆర్ఎస్ఎస్ ఆరు జిల్లాల సహాయ వ్యవస్థాపకులు దావునూరి మురళి అన్నారు. ఆదివారం మంథని గాంధీ చౌక్ లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ దేశమంటే మనుషులే కాదు దేశమంటే మట్టి అని సంఘ్ భావిస్తుందని ఆయన పేర్కొన్నారు. 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఆర్ఎస్ఎస్ సంస్థ దినదినం అభిప్రాయంతో దేశంలోని మారుమూల ప్రాంతాల్లో కూడా పూర్తిగా విస్తరించిందని ఆయన గుర్తు చేశారు. 1962 లో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు చూపిన ధైర్యసహసాలను గుర్తించిన అప్పటి ప్రధానమంత్రి దేశ సైనికులతో పాటు పరేడ్లో పాల్గొనాలని చెప్పిన మాటలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే అప్పటి ప్రధానమంత్రి ఆర్ఎస్ఎస్ ఉన్నంతకాలం దేశం సుభిక్షంగా ఉంటుందని కొనియాడారన్నారు. ఏ సంస్థలో అయినా పదవుల పంచాయతీ ఉంటుందని ఆర్ఎస్ఎస్ లో మాత్రం క్రమశిక్షణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వ్యక్తి దోషాలు వ్యవస్థకు అంటని ఒక మహోన్నత విధానం ఆర్ఎస్ఎస్ విధానమని ఆయన తెలిపారు. అనంతరం కార్యవాహ గర్రెపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ విధివిధానాల పట్ల యువత ఎంతో ఆకర్షితులవుతున్నారని క్రమశిక్షణ కలిగిన ఆర్ఎస్ఎస్ మనిషి జీవన విధానానికి బాటలు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బౌద్ధిక్ ప్రముఖ్ లక్కిరెడ్డి అన్వేష్, ధర్మ జాగరణ సేవా ప్రముఖులు మారుపాక నాగన్న కనుకుంట్ల స్వామి, పెద్దపల్లి వ్యవస్థాపకులు మాడిశెట్టి సుదర్శన్, సురేందర్, కొండపాక సత్య ప్రకాష్ లు పాల్గొన్నారు.

# ఎగ్లాస్పూర్ గ్రామంలో మంచి నీటికి కటకట.

## నీటి సమస్యను

## పరిష్కరించాలని సిపిఎం

## డిమాండ్.



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండలం ఎగ్లాస్పూర్ గ్రామం అంబేద్కర్ కాలనీలో సిపిఎం బృందం పర్యటించి ఇంటింటికి తిరుగుతూ మంచినీటి నల్ల కలెక్షన్లను పరిశీలించి దళితులతో మాట్లాడి సమస్యలను తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ మంథని నియోజకవర్గ కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న ఎగ్లాస్పూర్ గ్రామంలో అంబేద్కర్ కాలనీలో దళితులు గత మూడు నెలలుగా త్రాగునీటి కోసం తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని నీటి కోసం నల్ల కనెక్షన్ వద్ద మూడు మీటర్ల లోతు గుంతలు తవ్వి జగ్గులతో మంచినీటిని తోడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మూడు నెలలుగా గ్రామపంచాయతీ కార్యదర్శి కి పలుమార్లు విన్నవించుకున్న ఈ సమస్యను పట్టించుకోక పోవడం బాధాకరమని విమర్శించారు బోరు బావి చెడిపోయి మూడు నెలలు గడుస్తున్నా రిపేర్ చేయడానికి దిక్కు మొక్కు లేదని దళిత మహిళలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు ప్రజలకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించడమే ప్రధాన లక్ష్యమని చెప్పుకునే పాలకులు ఎక్కడ పోయారని విమర్శించారు కేవలం దళితులు కాబట్టే వీరి పట్ల గ్రామపంచాయతీ కార్యదర్శి చిన్న చూపు చూస్తున్నారని దుయ్యబట్టారు రాజకీయాల పట్ల ఉన్న ప్రేమ దళితుల మీద లేదని అన్నారు త్రాగునీటి కోసం దళిత మహిళలు బిందెలతో దూర ప్రాంతాల నుండి మంచినీటిని తీసుకొస్తున్నారని అన్నారు ఆధునిక కంప్యూటర్. యుగంలో కూడా త్రాగునీటి కోసం కొట్లాడటం బాధాకరమని అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి చెడిపోయిన బోరుబావిని మరమ్మతులు చేయించి పైపులైన్లను సక్రమంగా అమర్చి కాలనీలో మంచినీరు అందించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దళితులకు మంచినీరు అందించే వరకు పోరాడుతామని అవసరమైతే గ్రామపంచాయతీ ఎంపీడీవో కార్యాలయాలను దళితులతో ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్ల సందీప్, గొర్రెంకల సురేష్,మంథని లింగయ్య దళితులు చెన్నూరు కనకయ్య ఖంపెల్లి గట్టయ్య చెన్నూరు సురేష్ బూడిద వెంకటి మంథని సమ్మక్క కాంపల్లి శంకరమ్మ ,సమ్ము మంథని విజయ, కోయిల బానమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డిజేఎఫ్ పేరును దుర్వినియోగం చేస్తే సహించేదిలేదు

**జిల్లాల కమిటీ తర్వాతే రాష్ట్రాధ్యక్షుడి నియామకం**

**డిజేఎఫ్ వ్యవస్థాపక నేతల స్పష్టీకరణ.**




పెద్దపల్లి( ప్రశ్న న్యూస్) డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పేరును దుర్వినియోగం చేసే వ్యక్తులపై చర్యలుంటాయని ఆ సంఘం వ్యవస్థాపక సభ్యులు స్పష్టం చేశారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్ క్లబులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, డిజెఎఫ్ స్థాపించే సమయంలో మానసాని క్రిష్ణారెడ్డి అనేవ్యక్తిని రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం జరిగిందని, అయితే సంఘ నిబంధనలు విరుద్దంగా, వ్యవస్థాపక సభ్యులకు సమాచారం తెలపకుండా తనను జాతీయాధ్యక్షుడిగా ప్రకటించుకోవడం జరిగిందని వివరించారు. దీంతో అతడిని పదివి నుండి తొలగించినట్లు పేర్కొన్నారు. ఇకపై డిజేఎఫ్ పేరుతో ఎక్కడైనా కార్యక్రమాలు చేపడితే సహించేదిలేదని హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న రాష్ట్ర, జాతీయ కమిటీలు అన్నింటిని రద్దు చేసినట్లు తెలిపిన వారు జిల్లాల కమిటీల అనంతరం నూతన రాష్ట్రఅధ్యక్షుడి నియామకం ఉంటుందని స్పష్టం చేశారు. నూతన కమిటీలు పూర్తయ్యే వరకు రాష్ట్ర కన్వీనరుగా ఏనుగు మల్లారెడ్డి, కోకన్వీనరుగా శ్రీనివాసరావు జాదవ్, జిల్లా కన్వీనరుగా నారమల్ల విజయ్ కుమార్, కోకన్వీనరుగా అరికిల్ల జయకుమార్ తాత్కాలిక బాద్యతల్లో కొనసాగుతారన్నారు. ఈ సమావేశంలో డిజేఎఫ్ వ్యవస్థాపక ఉపాధ్యక్షులు బీరం తేజోమూర్తి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు జాదవ్, సం యుక్త కార్యదర్శి మాసం రత్నాకర్, కోశాధికారి ఏనుగు మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులు నీలాల శ్రీనివాస్, నారమల్ల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రంగంలోకి భోజ్‌పురీ సింగర్స్- అసెంబ్లీ ఎన్నికల్లో జానపద హంగులు! ఎవరు గెలుస్తారో?





బిహార్ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే భోజ్‌పురీ పాటలు ఎప్పటినుంచో ప్రజల్లో విపరీతమైన ఆదరణ పొందుతున్నాయి. ఇప్పుడు అదే జానపద రంగు రాజకీయ రంగస్థలంపై పడబోతోంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అనేకమంది ప్రముఖ భోజ్‌పురీ గాయనీ గాయకులు పోటీకి సిద్ధమవుతుండటంతో ఎన్నికల వేడి మరింత పెరిగింది. అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు వీరిని తమ బరిలోకి దింపేందుకు తెగ ప్రయత్నాలు చేస్తున్నాయి.

ప్రముఖ భోజ్‌పురీ జానపద గాయని మైథిలీ ఠాకూర్ (25) బీజేపీ తరఫున పోటీకి సిద్ధమవుతున్నట్లు ఇప్పటికే వెల్లడించారు. పార్టీ నేతలు వినోద్ తావ్డే, కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్‌లతో భేటీ అయిన ఆమె, "ఇది నా జీవితంలో కొత్త దశ ప్రజల కోసం పనిచేయడానికి సిద్ధంగా ఉన్న" అని చెప్పారు. మరోవైపు గాయని శిల్పి రాజ్ కూడా రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ (రామ్‌విలాస్) నేత చిరాగ్ పాసవాన్‌ను కలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె పోటీ చేసే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీ కూడా భోజ్‌పురీ రంగానికి ప్రాధాన్యం ఇస్తోంది. గాయకుడు రితేశ్ రంజన్ పాండేను కర్గహర్ నుంచి అభ్యర్థిగా ప్రకటించింది. "ఈ నేల నా ఊరు, ప్రజల మద్దతు నాతోనే ఉంటుంది" అని రితేశ్ నమ్మకంగా తెలిపారు. మరో ప్రముఖ గాయకుడు అలోక్ కుమార్ కూడా జన్ సురాజ్‌లో చేరారు. అయితే, ఆయన పోటీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. పార్టీ ఆదేశిస్తే మాత్రం పోటీ చేసే విషయాన్ని పునరాలోచిస్తానని అన్నారు. భోజ్‌పురీ సూపర్‌స్టార్ పవన్ సింగ్ గత లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన విషయం తెలిసిందే. ఈసారి బీజేపీ తరఫున బరిలో ఉంటారని వార్తలు వచ్చాయి. బీజేపీ అగ్రనేత అమిత్ షా, ఆర్ఎల్ఎం అధినేత ఉపేంద్ర కుష్వాహాతో భేటీ కావడంతో ఈ ఊహాగానాలు బలపడ్డాయి. కానీ తాజాగా (అక్టోబర్ 11న) ఆయన ఎన్నికలకు దూరంగా ఉండబోతున్నట్లు ప్రకటించారు. ఆశ్చర్యకరంగా, ఆయన భార్య జ్యోతి సింగ్ ఎ ప్రశాంత్ కిశోర్‌ను కలిసిన మరుసటి రోజే ఈ ప్రకటన రావడం చర్చనీయాంశంగా మారింది.ప్రస్తుతం భోజ్‌పురీ గాయకుల్లో అసెంబ్లీలో ఉన్న ఏకైక ఎమ్మెల్యే వినయ్ బిహారీ. ఆయన వెస్ట్ చంపారన్‌లోని లౌరియా నియోజకవర్గానికి బీజేపీ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ మాట్లాడుతూ, "భోజ్‌పురీ కళాకారులు ప్రజలతో మమేకమయ్యే శక్తి కలవారు. ఈ ఎన్నికల్లోనూ వారిలో పలువురు విజయాన్ని అందుకుంటారు" అని నమ్మకం వ్యక్తం చేశారు.భోజ్‌పురీ, బక్సర్, రోహ్తాస్, కైమూర్ జిల్లాలు షహాబాద్ ప్రాంతంగా పరిగణిస్తారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడ ఉన్న 22 స్థానాల్లో కేవలం రెండుచోట్లే ఎన్డీఏ విజయాన్ని సాధించింది. ఈసారి జానపద తారల ఎంట్రీతో ఆ సమీకరణాలు మారతాయా అన్నదే ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సోమవారం 13 అక్టోబర్2025

## సీఐటీయూ రాష్ట్ర మహాసభలకు విరాళాలు ఇవ్వండి

**మహాసభలా ఆహ్వాన సంఘం వైస్ చైర్మన్ ఎం. అడివయ్య**

**నర్సాపూర్ మండలం పెద్దచింతకుంట**

**గ్రామంలో ఇంటింటికి సీఐటీయూ.**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు జయప్రదం చేయడం కోసం కార్మికులు, ప్రజలు విరాళాలు ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం వైస్ చైర్మన్ ఎం. అడివయ్య పిలుపునిచ్చారు. మెదక్ పట్టణ కేంద్రంలో డిసెంబర్ 7,8,9 మహాసభలు నిర్వహిస్తున్నామని, మహాసభలా నిర్వహణ కోసం ఆదివారం నర్సాపూర్ మండలం పెద్దచింతకుంట గ్రామంలో ఇంటింటికి విరాళాలు సేకరించారు.


ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం కార్మికుల పక్షాన పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం సీఐటీయూ అన్నారు. తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు మెదక్ జిల్లాలో తొలి సారిగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో సంగటిత, అసంగటిత రంగ కార్మికుల సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. స్కీమ్ వర్కర్లతో ప్రభుత్వాలు వెట్టిచకిరి చేయిస్తున్నాయని అన్నారు. పారిశ్రామిక ప్రాంతాల్లో కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మికుల శ్రమను యాజమాన్యలు దోచుకుంటున్నాయని అన్నారు. ఆటో, హామాలి, భవన నిర్మాణ కార్మికులకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. ఈ మహాసభలలో కార్మికుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. జిల్లాలోని కార్మికులు, ప్రజలు విరాళాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు పాల్గొన్నారు.

## మేడ్చల్ బస్టాండ్ లో పోలియో డ్రాప్స్




మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ బస్ స్టాండ్ లో నిర్వహించిన పోలియో డ్రాప్స్ కు విశేష స్పందన లభించింది. ప్రయాణికులు తమ 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో డ్రాప్స్ వేయించుకున్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సుధాకర్ మాట్లాడుతూ మేడ్చల్ బస్ డిపోలో ఏర్పాటుచేసిన పోలియో కేంద్రంలో ప్రయాణికులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ముందు కొంచెంకొంచెం అలవాటు చేస్తారు - ఆ తర్వాత ప్రాణాలే తీస్తారు



రాష్ట్రంలో పెరుగుతున్న గంజాయి క్రయవిక్రయాలు – ఆర్థిక అవసరాల కోసం బానిసలుగా మారుతున్న యువత – ఉచ్చులోకి లాగి మళ్లీ బయటకు వెళ్తే ప్రాణాలు తీస్తున్న గంజాయి బ్యాచ్
ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గంజాయి క్రయవిక్రయాలు జోరుగా సాగుతున్నాయి. యువకులు వివిధ చదువులు, వృత్తులు నిమిత్తం నగరాలకు వెళ్లి వచ్చినవారు తదితరులు వారి ఆర్థిక అవసరాలు, జల్సాల కోసం అక్రమ వ్యాపారాలను ఎంచుకుంటున్నారు. మాదకద్రవ్యాల వ్యాపారంలో పైసా పెట్టుబడి పెట్టక్కర్లేదు. అలవాటు ఉన్నవాళ్లను మచ్చిక చేసుకొని అందులో యువకులు ఎక్కువగా ఎంపిక చేసుకుంటున్నారు. ఉచ్చులోకి కొత్తవారు : ముందుగా కొంచెంకొంచెం ఉచితంగా ఇస్తుంటారు. ఇలా వారు తాగి ఇతరులకు డబ్బులకు విక్రయించడం అలవాటు చేస్తున్నారు. యువకులు, విద్యార్థులు ఈ ఉచ్చులోకి ఎక్కువగా ప్రవేశిస్తున్నారు. ఒక్కసారి అక్రమార్కులతో సంబంధాలు పెట్టుకున్న వారు దీనిలో నుంచి బయటపడలేక పోతున్నారు. ఒకవేళ మధ్యలో ఈ తరహా చీకటి వ్యాపారం నుంచి బయటపడాలని భావించినా అక్రమార్కులు మాత్రం వదలడం లేదు. ఇలాగే వేములవాడ పట్టణంలో ఇదే తరహాలో కొందరు యువకులంతా కలిసి ఇతర ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకొచ్చి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో విక్రయించేవారు. ఒకసారి పోలీసులకు పట్టుబడటంతో ముఠాలోని ఒక యువకుడు వీరితో కలవకుండా వేరే పని చేసుకుంటున్నాడు. దీంతో వీరి మత్తు దందా లావాదేవీలు పోలీసులకు చెబుతున్నాడంటూ అతడిని అతి కిరాతకంగా కత్తులతో నరికి చంపారు అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.
తెర వెనక ఉన్నవారి సంగతి? : రూ.1000, రూ.500 కోసం మాదక ద్రవ్యాలను రవాణా చేసేవారు నిఘా అధికారులకు దొరుకుతున్నా తెర వెనుక ఉంటున్నవారు మాత్రం దొరకడం లేదు. వీరిని ఎంత ప్రశ్నించినా కీలక వ్యక్తుల పేర్లు మాత్రం బయటకు రావడం లేదు. దీందో గంజాయి ముఠాలు యథేచ్ఛగా తమ కార్యకలాపాలను సాగిస్తున్నాయి. విద్యార్థులను, యువతను వినియోగించుకుంటూ చీకటి వ్యాపారాన్ని సాగిస్తున్నాయి. ఈ విషయాలను తల్లిదండ్రులు ముందే పసిగట్టాలి : జిల్లాలో నిఘా ఏర్పాటు చేసి పూర్తిగా నిర్మూలించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ మహేశ్ బి.గితె తెలిపారు. గంజాయి అలవాటు పడిన యువకుల్లో మార్పు కనిపిస్తుందన్నారు. ఈ తేడాను తల్లిదండ్రులు పసిగట్టాలని కోరారు. జిల్లా ఆసుపత్రిలో ఎన్సీడీ కేంద్రంలో చికిత్స అందించాలని సూచించారు. ఇలాంటి వాటిపై పోలీసులకు సమాచారం ఇస్తే సరఫరాదారులను పట్టుకుంటామని ఎస్పీ తెలిపారు. వీర్నపల్లి మండలం సీతారాంనాయక్ తండాకు చెందిన ఇద్దరు 26,27 ఏళ్ల యువకులు సిరిసిల్ల పట్టణంలోని దుకాణాల్లో పని చేస్తున్నారు. మద్యంతో పాటు గంజాయికి అలవాటు పడ్డారు. నిజామాబాద్‌లో తక్కువ ధరకు కొనుగోలు చేసి తీసుకొచ్చేవారు. వారు కొంత గంజాయిని ఉంచుకొని మిగతాది ఎక్కువ ధరకు అమ్మేవారు. వీరిని ఆగస్టులో పట్టుకొని కేసు నమోదు చేశారు. హైదరాబాద్‌లోని ఒక పబ్‌లో పని చేస్తున్న 23 ఏళ్ల యువకుడు దసరా పండగకు సొంతూరు ఎల్లారెడ్డిపేటకు వచ్చాడు. తనతోపాటు తీసుకొచ్చిన గంజాయిని గ్రామంలోని స్నేహితుడికి ఇవ్వడంతో పాటు మరికొంత ఇతరులకు విక్రయించేందుకు సిద్ధం అయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆ యువకులతో పాటు వారి వద్ద ఉన్న గంజాయిని పట్టుకున్నారు. "హైదరాబాద్‌లోని ఒక పబ్‌లో పనిచేస్తున్న 23 ఏళ్ల యువకుడు దసరా పండగకు సొంతూరు ఎల్లారెడ్డిపేటకు వచ్చాడు. తనతోపాటు తీసుకొచ్చిన గంజాయిని గ్రామంలోని స్నేహితుడికి ఇవ్వడంతోపాటు మరికొంత ఇతరులకు విక్రయించేందుకు సిద్ధమయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆ యువకులతో పాటు వారి వద్ద ఉన్న గంజాయిని పట్టుకున్నారు.

# మృత్యు మార్గంగా మారిన ప్రధాన రహదారి..!!

**- అడుక్కో గుంతతో భయంభయంగా వాహనదారుల రాకపోకలు..**

**- వాహనదారులకు బాధలు పట్టని ఆర్అండ్బి అధికారులు.**

**- ఏమాత్రం శ్రద్ధ చూపని ప్రజా ప్రతినిధి.. అధికారులు..**







జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 12: మండలకేంద్రంలోని ప్రధాన రహదారి గుంతల మయమై అద్వాన్నంగా మారాయి దీంతో ప్రధాన రహదారిపై గుంతలు వాహన చోదకులను భయపెడుతున్నాయి. వాహనదారులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన రహదారులు మృత్యు ఢంకా మోగిస్తున్నాయి. రెండేళ్లుగా ఆర్అండ్బీ అధికారులు తట్ట మట్టి కూడా వేసే వారు లేక పోవడంతో రోడ్డెక్కాలంటే వాహన చోదకులు వణికిపోతున్నారు. మండలపరిధిలోని మాచినిపేట తండా నుండి వినోభానగర్ వరకు పెద్దపెద్ద గోతులతో. కంకరతేలిన రోడ్లు వాహన చోదకులను బెంబేలెత్తిస్తున్నాయి. అసలే అంతంత మాత్రంగా ఉన్న రోడ్లుకు ఇటీవల కురుస్తున్న వర్షాలు తోడవడంతో చిధ్రమై పోయాయి. ప్రమాదాలకు కేంద్రాలుగా పలు రోడ్లు మారాయి. పగలు అష్టకష్టాలు పడి రాకపోకలు సాగిస్తున్నా. రాత్రుళ్లు మాత్రం ఆయా రోడ్లపైకి వెళ్లేందుకు భారీ వాహన చోదకులు సైతం భయపడుతున్నారు. రోడ్లు బాగు చేయండి సార్ అని ఆయా ప్రాంతాల ప్రజలు చేసుకుంటున్న వేడుకోలు అటు అధికారులను..ఇటు ప్రజాప్రతినిధులను కూడా కదల్చలేకపోతున్నాయి.

**– ఏమాత్రం శ్రద్ధ చూపని ప్రజాప్రతినిధి, అధికారులు.!**

ప్రధాన రహదారిపై గుంటలవలన ప్రమాద సంఘటనలు పునరావృతం అవుతున్నా ప్రజా ప్రతినిదులు, అధికారులు స్పందించకపోవడం ప్రజల్లో అసహనానికి దారితీస్తోంది. వర్షాకాలం మొదలైతే రహదారులు మరింత దెబ్బతిని వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. చిన్నపాటి వర్షం పడినా రహదారి అంతా గుంతలమయమై వాహనాలు నష్టపోవడం, ప్రయాణికులు ప్రమాదాలకు గురికావడం మామూలైపోయింది. ఇకనైనా అధికారులు మేల్కొని రహదారిని పునరుద్ధరిస్తారా? లేక మళ్లీ మళ్లీ వాహనాలు గుంతల్లో ప్రమాదాలు జరిగే వరకు చూస్తారా?? అంటూ ప్రజలు మండిపడుతున్నారు. వెంటనే చర్యలు తీసుకుని రహదారిని బాగు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం ఎప్పటి వరకు అన్న ప్రశ్న ఇప్పుడు మండలంలో చర్చనీయాంశమైంది.

**– మరమ్మత్తులు..మరిచారు..!!**

వర్షాకాలంలో దెబ్బతిన్న రోడ్లకు చేసే మరమ్మతులు గత ఏడాది నుంచి నిలిచిపోయాయి. ప్రభుత్వం సంక్షేమ పథకాలకు మినహా అభివృద్ధి పనులకు బడ్జెట్‌ని విడుదల చేయకపోతుండటంతో కొత్త రోడ్ల నిర్మాణం మాట అటుంచి ఉన్న రోడ్ల మరమ్మతులకు కూడా నోచుకోవడం లేదు. గతంలో వర్షాకాలంలో ధ్వంసమైన రోడ్లకు సంబంధించి తాత్కాలిక, శాశ్వత మరమ్మతుల పేరుతో తొలుత ప్రతిపాదనలు స్వీకరించి ఆ తర్వాత ప్రభుత్వం నిధులు మంజూరు చేసి రోడ్లకు రిపేర్లు చేయించేది. ఇప్పుడు ఆ పరిస్థితి ఏ కోశాన కనిపించడం లేదు. ఇప్పటికైనా అధికారులు రోడ్డు పై గుంతలు పూడ్చాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## కార్మికులకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వ పథకాల అందేలా కృషి చేయాలి

**-బి జె ఎం ఎస్ జాతీయ అధ్యక్షులు శాంత్ ప్రకాష్ జాటవ్**

**-సంఘటిత అసంఘటిత కార్మికుల శ్రేయస్సే బిజె ఎం ఎస్ లక్ష్యం**

**-బి జె ఎం ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి సామేలు**

**-బి జె ఎం ఎస్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తా**

**-బి జె ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్ యాదవ్**




గూడూరు (ప్రశ్న న్యూస్)దేశంలోని సంఘటిత అసంఘటిత కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను కార్మికులకు చేరేలా బీజేఎంఎస్ కృషి చేయాలని బిజెపి ఎస్టి మోర్చా మాజీ జాతీయ అధ్యక్షులు, భారతీయ జనతా మజ్దూర్ సంగ్ జాతీయ అధ్యక్షులు శాంత్ ప్రకాష్ జాటవ్ పేర్కొన్నారు. ఆదివారం గూడూరు రెండో పట్టణంలోని బ్రాహ్మణ సేవా సంఘం భవనంలో భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నాలి మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో గూడూర్ డివిజన్ లోని బి జె ఎం ఎస్ కార్మిక సంఘాలు సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అతిథులుగా జాతీయ అధ్యక్షులు, జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ కర్ణాటక కేరళ రాష్ట్రాల అధ్యక్షులు, బాధ్యులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. జాతీయ అధ్యక్షులను రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్ యాదవ్ శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా మధుసూదన్ యాదవ్ ను కూడా జాతీయ అధ్యక్షులు సత్కరించారు. నూతనంగా ఎన్నికైన జిల్లాల అధ్యక్షులకు జాతీయ అధ్యక్షుల ద్వారా నియామక పత్రాలను అందజేశారు. అనంతరం సందర్భంగా జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో అనేక రంగాలలో పనిచేసే కార్మికులకు ఉపాధి లేక వీధిని పడ్డారని,ముఖ్యంగా గత 5 సంవత్సరాల నుండి మైనింగ్ కార్మికులు ఇబ్బందు పడుతున్నారన్న విషయాన్ని రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్ యాదవ్ ద్వారా తెలిసిందని కేంద్ర ప్రభుత్వ చర్చించి మైనింగ్ తిరిగి ప్రారంభించే విధంగా కార్మికుల ఉపాధి కల్పించేందుకు బీజేఎంఎస్ కృషి చేస్తుందని తెలిపారు. భారతదేశంలో ఏ కేంద్ర ప్రభుత్వం చేయని విధంగా భారతీయ జనతా పార్టీ శ్రామికుల ఉపాధికి మెరుగైన అవకాశలను కల్పిస్తుందన్నారు. డిజిటల్ ఆర్థిక లావాదేవీలు పెరిగిన తరువాత ప్రపంచంలోనే అత్యధిక డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయన్నారు. 63శాతం వినియోగంలో డిజిటల్ వినియోగం సాధించడం భాజపా ప్రభుత్వం తో సాధ్యమైందని తెలిపారు. ఇళ్ళు లేని నిరుపేద కార్మికులకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన్ ధ్వారా కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. మరుగుదొడ్లు కూడా నిర్మింపజేస్తామన్నారు. బడి బయటి పిల్లలను పాఠశాలల్లో చేర్పించేలా బి జె ఎం ఎస్ శ్రేణులు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు నైపుణ్య రంగాల్లో శిక్షణ కల్పించి ఇతరులకు శిక్షణ పొందిన వారే పారిశ్రామికవేత్తలుగా ఎదిగి స్వయంగా ఇతరులకుఉపాధి కల్పించగలిగేలా భావి భారత పౌరులను తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పరిశ్రమలు వస్తే ఉపాధి అవకాశాలు ప్రత్యక్షంగా పరోక్షంగా అనేకమందికి అవకాశాలు ఉంటాయన్నారు. పరిశ్రమల ద్వారా స్థానికులకు ఉపాధి కల్పించే విధంగా డిమాండ్ చేయాలన్నారు. పరిశ్రమలను కాపాడుకుందాం భవిష్యత్తును కాపాడుకుందాం అని నినాదంతో బి జె ఎం ఎస్ ముందుకు పోవాలన్నారు. ఆపరేషన్ సింధు పేరుతో పాకిస్తాన్ సైనికులకు భారత సైనికులు బుద్ధి చెప్పిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. బిజేఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దిశెట్టి సామేలు మాట్లాడుతూ భారతదేశంలోనే కార్మికుల కోసం పోరాటం చేస్తే వ్యవస్థ బీజేఎంఎస్ అని తెలిపారు. దేశవ్యాప్తంగా 25 రాష్ట్రాల్లో బీజేఎమ్ఎస్ కమిటీ లు కార్మికుల శ్రేయస్సు పనిచేస్తున్నాయన్నారు. సంఘటిత అసంఘటిత రంగాల్లో పనిచేసే అన్ని వర్గాల కార్మికుల శ్రేయస్సుకు బి జె ఎం ఎస్ తెలిపారు. రాష్ట్రంలోని బీజేఎంఎస్ అభివృద్ధికి వంతు కృషి చేసి బలోపేతానికి ముందుకు తీసుకుపోతారని ఆంధ్రప్రదేశ్ బీజేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నాలి మధుసూదన్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షులుదేవకుమార్ శర్మ, కేరళ రాష్ట్ర అధ్యక్షుడు.కె ఎం. బాలకృష్ణ, జాతీయ కార్యదర్శి వేలూరు సంతోష్ ప్రశాంత్ , జాతీయ ప్రధాన కార్యదర్శి యశ్ పవార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర నాయకులు సుధాకర్ రెడ్డి, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోజీ, బి జె ఎం ఎస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి పల్లి కోటేశ్వరరావు, ఏపీ ఏపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శివ కుమార్ యాదవ్ , నూతనంగా ఎన్నికైన వివిధ జిల్లాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేసిన మేడ్చల్ మున్సిపల్ కమిషనర్

మేడ్చల్( ప్రశ్న న్యూస్) మేడ్చల్ మునిసిపల్ కార్యాలయం లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని మునిసిపల్ కమీషనర్ కె. చంద్ర ప్రకాష్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత సమాజ స్థాపనకు 5 సంవత్సరాల వయస్సు లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరి అని సూచించారు. మన పరిసరాల చుట్టూ ఉండే 5 సంవత్సరాల వయస్సు లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం మనందరి బాధ్యత అని అన్నారు. మన దేశంలో 1995 లో మొదలై నేటికి కొనసాగుతున్న పల్స్ పోలియో కార్యక్రమం గొప్ప విజయాన్ని సాధించి, భారత దేశం పోలియో ఫ్రీ దేశంగా గుర్తింపు పొందడంలో కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. పిల్లల బంగారు భవిష్యత్తుకు తల్లి తండ్రులు తప్పకుండా పల్స్ పోలియో గురించి అవగాహన కలిగివుండాలని తెలిపారు.



PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సోమవారం 13 అక్టోబర్ 2025

# సముద్రమట్టం.. సమాన ప్రాంతం



చుట్టూ సముద్రం.. కనుచూపు మేర నీరు.. మేఘాలను తాకే అలలు.. అందమైన ద్వీపం. ఇన్ని ఆనందాల నడుమ కొన్ని అనివార్యాలు కూడా ఉంటాయి. కిరిబటి సముద్ర తీర ప్రాంతంలో ఉన్న ఒక పట్టణం. పసిఫిక్ మహా సముద్రానికి మధ్యలో 33 సముద్ర దీవులు, పగడపు దిబ్బలు కలిగిన అదుతే దీవి.ఆకాశం నుంచి మొదలు నేలపై ఉన్న సముద్రపు నీళ్లు కూడా నీలిరంగు వర?ంలో ఉంటాయి. మధ్యన ఆకుపచ్చ అందాలతో చెట్లు ఏదో పెయింటింగ్ వేసినంత అదుతేంగా దర్శనమిస్తాయి. 2100 నుంచి ఈ ప్రాంతంలో మనుషుల సంచరిస్తున్నాయి. ఇక్కడ ప్రాణుల మనుగడ సాగుతుందని తెలుస్తుంది. సముద్రపు అంచున గోడలా ఉన్న ఈ నగరం సముద్ర అలల తాకిడికి శిథిలావస్థకు చేరుకున్నది. దాంతో అక్కడ నివాసం ఉండే జనాలు వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిపోయారు. ఇప్పుడు అక్కడ చూడడానికి ఏమీ లేకున్నా బాగుంటుంది. ప్రకృతి విపత్తుల వల్ల ఆ ప్రాంతం అంతా జలమయం అయి ఛిన్నాభిన్నం అయిపోయింది. అక్కడ ప్రజల శ్రమ ఫలితంగా ఆ ప్రాంతం మళ్లీ పూర్వ స్థితికి వచ్చింది. ప్రపంచంలో సూర్యుణి? మొదట ఇక్కడి వాళ్లు మాత్రమే చూడగలరు. కిరిబటి ప్రపంచంలోనే ఒక వింతైన సముద్ర దీవి. ఇప్పుడా ప్రాంతం అంతా టువాలుగా మారిపోయింది. అక్కడి ప్రభుత్వం ప్రజలకు ధైర్యాన్నిస్తూ పర్యాటకాన్ని, ఉపాధిని పెంచుతున్నది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాలతో కలిసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నది. ఇవన్నీ పక్కన పెడితే ఈ ప్రాంతం సముద్ర మట్టానికి సమానంగా ఉంటుంది.




# నూటొక్క సొరంగాల అద్భుతం

ఒకవైపు నల్లమల కొండల అందాలు.. ఇంకోవైపు ఆహ్లాదకరమైన వాతావరణం. ఈ పైపై అందాలను సవాలు చేస్తూ వెలిసిన భారీ బిలం. అందులోనే ఆలయాలు. అందులోనే కోనేరులు. అంతుచిక్కని రహస్యాలు. గుంటూరు జిల్లా పిడుగురాళ్ల సమీపంలో ఉన్న గుత్తికొండ బిలం విశేషాలివి.గుత్తికొండ బిలం ప్రకృతి అదుతేం. 101 సొరంగాలతో ఉంటుంది. ఇవి యుగాల కిందట ఏర్పడినవని చెబుతారు. వీటిలో నూటొక్క కొలనులు ఉన్నాయంటారు. గుర్తించినవి మాత్రం ఆరేడే! చీకటి గుహలో ఉన్నా.. కొలనుల్లోని నీరు స్వఛరేగా ఉండటం విశేషం. కొలను అడుగు భాగం కనిపించేంత పారదర్శకంగా నీళ్లుంటాయి. చీకటి మల్లయ్య స్వామి గుడి బిలంలోనే ఉంటుంది. కొలనులో స్నానం ఆచరించి మల్లయ్యస్వామిని దర్శించుకుంటారు భక్తులు. ఆధ్యాత్మిక యాత్ర మాత్రమే కాదు ఇది. విచిత్రమైన బిలం.. అందులో సొరంగాలు.. పర్యాటకులను ఆశ్చర్యపరుస్తాయి. కొన్ని సొరంగాలు శ్రీశైలం, అమరావతి, తిరుపతి, అహోబిలం, చేజర్లకు దారితీస్తాయని చెబుతారు. శాలివాహన రాజుల కాలంలో గుత్తికొండ బిలం బాగా వెలుగులోకి వచ్చింది. ఈ క్షేత్రాన్ని దక్షిణకాశీగా పిలిచేవారు. కొండపై అమ్మవారి ఆలయంతో పాటు భరతమాత గుడి ఉంది. పల్నాటి యుద్ధం తర్వాత బ్రహ్మనాయుడు ఈ బిలంలోనే తపస్సు చేసి దేవుడిలో ఐక్యమయ్యాడని స్థానిక కథనం. బిలంలోని ఓ సొరంగానికి బ్రహ్మనాయుడి పేరు పెట్టారు. ఆషాఢ మాసంలో వచ్చే తొలి ఏకాదశి, శివరాత్రి సందరరేగా గుత్తికొండకు భక్తులు భారీగా తరలి వస్తారు.

చేరుకునేదిలా..
గుంటూరు నుంచి పిడుగురాళ్లకు వెళ్లాలి. అక్కడి నుంచి జానపాడు, జూలకల్లు మీదుగా గుత్తికొండ బిలం (20 కి.మీ.) చేరుకోవాలి.

# పశ్చిమ కనుమల్లో ఆకుపచ్చ స్వర్గం

అడవి.. మానవ మూలాల్ని మరిచి పోకుండా దాచుకున్న మార్మిక ప్రపంచం. అందులోకి అడుగు పెడితే.. మానవుల నుంచి మనుషులుగా మారాక.. మరిచిపోయిన ఆ ఆదిమ బంధం మళ్లీ గుర్తుకొస్తుంది. కేరళలోని వయనాడ్‌లో నాలుగు రోజులు అరణ్యవాసం చేస్తే.. ఆ అద్భుత అనుభవం మన సొంతమవుతుంది. అడవుల్లోని ఆకుపచ్చ పరవశం, ప్రకృతి సౌందర్యం, జల గలగలలు, పక్షుల కిలకిలలు.. మలబార్ రుచులు.. మైమరపిస్తాయి. పర్యాటక ప్రియుల కోసం.. వయనాడ్ టూరిజం ఆర్గనైజేషన్ ఏటా మాన్‌సూన్ కార్నివాల్ స్ప్లాష్‌ను నిర్వహిస్తోంది. 'ఆంధ్రజ్యోతి'తో పాటు పలు పత్రికల ప్రతినిధులను అందుకు ఆహ్వానించింది. ఈ బృందం వయనాడ్ ప్రాంతంలోని పలు పర్యాటక ప్రదేశాలను తిలకించింది.. నగరంలో బతుకుతుంటే అడవిలో బతుకుతున్నట్లే ఉంటుంది. అదే, నిజమైన అడవిలోకి వెళితే మనలోకి మనం ప్రయాణించిన అనుభూతి కలుగుతుంది. రెండు చోట్లా మనిషి ఏకాకే..! కిక్కిరిసిన జనారణ్యంలోని ఒంటరితనానికీ, ఆకుపచ్చ అరణ్యంలోని ఏకాంతానికీ – బతకడానికీ, జీవించడానికీ ఉన్నంత వ్యత్యాసం కనిపిస్తుంది. ఒకటి.. మనల్ని మనకు కాకుండా చేస్తే, మరొకటి.. మనల్ని మనకు మళ్లీ తిరిగి అప్పగిస్తుంది. అడవి.. ఒక అరోమా థెరపీ! మానసిక ఒత్తిళ్లను కడిగేసి.. కొత్త జీవశక్తిని నింపే ప్రకృతి చికిత్స. ఉత్తర కేరళలోని పశ్చిమ కనుమల్లో పరుచుకున్న ఆకుపచ్చ స్వర్గం 'వయనాడ్' అడవుల్లో విహరించినప్పుడు కలిగిన మధురానుభూతి ఇది. తిరువనంతపురం, అలప్పీ, కొట్టాయం, ఎర్నాకుళం వంటి దక్షిణ కేరళ ప్రాంతాలకు తెలుగువాళ్లు ఎక్కువగా వెళుతుంటారు కానీ, ఉత్తర కేరళను తక్కువ మందే సందర్శిస్తుంటారు. కర్ణాటక, తమిళనాడులకు దగ్గరగా ఉంటుంది కాబట్టి.. ఆ రాష్ట్రాలకు పర్యాటకుల తాకిడి ఎక్కువ. వయనాడ్, కోజికోడ్, మలప్పురం వంటివన్నీ ఉత్తర భాగంలోని పర్యటక ప్రదేశాలు. వీటిలో వయనాడ్ ఎంతో ప్రత్యేకమైనది. ఎటుచూసినా దట్టమైన అడవులు, కొండలు, లోయలు, నదులు, జలపాతాలు, వన్యప్రాణులు, కాఫీ, తేయాకు, మసాలా దినుసుల తోటలు, వక్క చెట్లు, ఆయుర్వేద పంచకర్మ చికిత్స కేంద్రాలు, విలాసవంతమైన రిసార్టులు.. కనువిందు చేస్తాయి. కోజికోడ్ నుంచి 76 కి.మీ. వెళితే.. ఈ ప్రాంతం వస్తుంది. కాలికట్ ఎయిర్‌పోర్టు నుంచి మూడున్నర గంటలు ప్రయాణిస్తే.. ఇక్కడికి చేరుకోవచ్చు. వయనాడ్ పర్వతాలు తమిళనాడులోని మధుమలై, కర్ణాటకలోని బందీపూర్‌ల మీదుగా విస్తరించాయి. మైసూర్, కూర్గ్, ఊటి, బెంగళూరులకు వెళ్లినప్పుడు.. వయనాడ్‌ను సందర్శించవచ్చు.




**యడక్కల్ కేవ్..** ప్రపంచ వారసత్వ సంపదల్లో ఒకటి. వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టా నుంచి పాతిక కిలోమీటర్ల దూరం. సముద్ర మట్టానికి 1200 మీటర్ల ఎత్తులో ఉంటుందీ గుహ. కొండ మీద నాలుగు పెద్ద గుండ్లతో గూడులా ఏర్పడిన ప్రకృతి మాయాజాలం. క్రీ.పూ.ఆరువేల ఏళ్ల క్రితం గిరిజనులకు ఆవాసంగా ఉండేదని చరిత్రకారులు చెబుతున్నారు. గుహ లోపలున్న రాళ్లపై చెక్కిన కుడ్యచిత్రాలు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. జంతువులు, పక్షులు, చక్రాల బండ్లు, అంకెలు, అక్షరాలను రాళ్లపై పొదిగారు. తలపై కిరీటం పెట్టుకున్న ఆదివాసీ నాయకుడి చిత్రం ఉంది. ఈ గుహను 1890లో మలబార్ జిల్లాలో పనిచేసిన పోలీసు అధికారి ఎఫ్.ఫాసెట్ కనుక్కున్నారు. అప్పట్లో ఆయన ఇండియన్ యాంటిక్వరీ అనే జర్నల్‌లో పరిశోధనాత్మక కథనం రాయడంతో వెలుగులోకి వచ్చింది. పర్వతారోహకులు, చరిత్ర ఔత్సాహికులకు ఎంతో నచ్చే ప్రదేశం ఇది. అయితే గుహపైకి చేరుకోవాలంటే కాస్త ప్రయాస పడాలి. గుహపైకి వెళ్లిన తరువాత కింద కనిపించే కొండలు, పచ్చదనం మన అలసటను మాయం చేస్తాయి.

**వైతిరి..** ఇదొక పట్టణం. కొండలు, అడవులు, జలపాతాలు, రిసార్టులకు పెట్టింది పేరు. వైతిరి నుంచి మూడు కిలోమీటర్లు వెళితే.. పోకొట్ అనే నాచురల్ లేక్‌కు చేరుకోవచ్చు. ప్రశాంతమైన వాతావరణం ఉంటుందిక్కడ. బోటు ఎక్కి సరస్సులో విహరించవచ్చు. సమీపంలోని ఆక్వేరియంలో రకరకాల చేపలు చూడ ముచ్చటగా ఉంటాయి. పిల్లలు ఆడుకోవడానికి ప్రత్యేక పార్క్ కూడా ఉంది. ఇక్కడి నుంచి సోచిపారా జలపాతానికీ చేరుకోవచ్చు. వైతిరి విలేజ్ స్టార్ హొటల్‌లో విడిది చేస్తే.. చుట్టుపక్కలున్న ప్రదేశాలన్నీ చుట్టేయొచ్చు. మూడు కిలోమీటర్ల నుంచి వంద కిలోమీటర్ల పరిధిలో కనీసం ఇరవై పర్యటక ప్రదేశాలను చూడొచ్చు. వైతిరి పట్టణం వయనాడ్ పర్యటనకు కేంద్రబిందువు.

**బాణాసుర డ్యామ్...** వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టాకు 21 కి.మీ. దూరంలోని బాణాసుర డ్యామ్‌కు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. దీన్ని 1979లో కబినీ నది మీద నిర్మించారు. కేరళను పాలించిన మహాబలి కొడుకు బాణాసుర పేరునే డ్యామ్‌కు పెట్టారు. పచ్చని కొండల మధ్యన చీలిన పాయల్లో ఒదిగి ఉంటుందీ డ్యామ్. మట్టితో కట్టిన అతి పెద్ద డ్యామ్ ఇదే. ఆసియాలో రెండోది. డ్యామ్‌ను తిలకించిన తరువాత శ్రీ అయ్యప్ప మందిర్, శ్రీ నాథ్ మందిర్, నిరూర్ శివ మందిర్ వంటి ఆలయాలను దర్శించవచ్చు. కల్‌పెట్టా మీదుగా వెళ్లే వాళ్లు.. ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని చెంబ్రాపీక్‌కు కూడా వెళ్లొచ్చు. మెప్పడి పట్టణం నుంచి వెళితే చాలా దగ్గర. వయనాడ్ జిల్లాలోనే అత్యంత ఎత్తయిన ప్రదేశం చెంబ్రా. సముద్ర మట్టానికి సుమారు 2,100 మీటర్ల ఎత్తులో ఉంటుంది. పర్వతారోహకులు ఉత్సాహంతో వస్తుంటారిక్కడికి. మెప్పడికి సమీపంలోని మరొక పర్యాటక ప్రదేశం.. సోచిపార జలపాతం. మూడు పాయలుగా అలరించే జలపాతం పర్యాటక అనుభూతిని రెట్టింపు చేస్తుంది.

# మలంగి.. మనసాగదండి! వారాంతంలో..





తెలంగాణకు దక్షిణాన ఉన్న నల్లమల అడవులు ఎంతటి అందమైనవో.. ఉత్తరాన విస్తరించిన కెరమెరి కొండలూ అంతే సుందరమైనవి. ఆదిలాబాద్–కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో విస్తరించిన గిరులు నిండా తరులతో అలరిస్తాయి. ఈ గుట్టల్లో ఓ భాగం మలంగి గిరులు. ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండల పరిధిలో విస్తరించి ఉన్న మలంగి కొండలు.. పచ్చదనంతో, నీటి చెలమలతో వేసవిలోనూ వ'సంతసాన్ని' కలిగిస్తాయి.

మలంగి లోయ గిరిజనుల ఆధ్యాత్మిక కేంద్రం. దశాబ్దాల కిందట ఫూలాజీ బాబా ఏళ్లకేళ్లు తపస్సు చేసిన ప్రాంతమిది. బాబా సిద్ధి పొందిన ప్రదేశానికి నేటికీ భక్తులు వస్తుంటారు. పట్నాపూర్ నుంచి మలంగి వరకు లోయమార్గంలో సాగే నాలుగు కిలోమీటర్ల ప్రయాణం ఓ అద్భుతం. రెండు గుట్టలు ఎక్కి దిగడంతో కలిగే అలసట.. అక్కడక్కడా తారసపడే జలపాతాలను చూడటంతో మాయం అవుతుంది. అందమైన నాలుగు జలపాతాలు 10 నుంచి 15 అడుగుల ఎత్తు నుంచి దూకుతూ చేసే నాట్యం నయన మనోహరంగా ఉంటుంది. ఈ కొండల నడుమ నేలంతా ఈనిందా అన్నట్టుగా పచ్చని పంటలు కనిపిస్తాయి.కాశీకుండం..లోయలో నడవలేని వాళ్లు రోడ్డు మార్గంలో మలంగి క్షేత్రానికి చేరుకోవచ్చు. దారంతా ఎగుడు దిగుడులతో ఉన్నా.. కొండల మధ్య పాములా వంకర్లు తిరుగుతూ గమ్యానికి దారితీస్తుంది. ఈ మార్గంలోనే పలకరిస్తుంది మలంగి వాగు. మండు వేసవిలోనూ నిండుగా ప్రవహిస్తూ ఆశ్చర్యం కలిగిస్తుంది. వాగుపై ఉన్న మడుగు జలక్రీడలకు వేదికగా నిలుస్తుంది.

అక్కడక్కడా ఉండే ద్వీపాలపై ఫూలాజీ బాబాకు సంబంధించిన పవిత్ర స్థలాలు దర్శనమిస్తాయి. ఇక్కడికి సమీపంలోనే బాబా ప్రార్థనా మందిరం ఉంటుంది. ఇంకాస్త ముందుకు వెళ్తే పట్నాపూర్ నుంచి వచ్చే కాలినడక మార్గం కలిసే చోటు వస్తుంది. ఇక్కడ వాగు మలుపును గంగా సంగమ స్థలంగా భావిస్తారు గిరిజనులు. సమీపంలో ఉండే కుండాన్ని కాశీకుండంగా భావించి పవిత్ర స్నానాలు ఆచరిస్తారు. తర్పణాలు విడుస్తుంటారు. భక్తితో బాబాను ఆరాధిస్తూనే.. ప్రకృతిలోని ప్రశాంతతను ఆస్వాదిస్తారు. మధురమైన జ్ఞాపకాలతో తిరుగు ప్రయాణం అవుతారు.

పట్నాపూర్ మలంగి క్షేత్రం దర్శించడానికి హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వెళ్లే మార్గంలో ప్రయాణించి గుడిహత్నూరుకు చేరుకోవాలి. అక్కడి నుంచి ఉట్నూరు (38 కి.మీ) వెళ్లి.. హస్నాపూర్ మీదుగా పట్నాపూర్ (25 కి.మీ.) చేరుకోవచ్చు. బస్సులు, ప్రైవేట్ వాహనాలు అందుబాటులో ఉంటాయి. బాబా ఆశ్రమం నుంచి మలంగి క్షేత్ర పరిసరాలన్నీ చుట్టి రావొచ్చు. బాబా జయంతికి..ఫూలాజీ బాబా తపస్సు ఆచరించిన ప్రాంతం కావడంతో.. మలంగి లోయను పవిత్రంగా భావిస్తారు గిరిజనులు. మలంగి వాగు ఆవలి ఒడ్డున బాబా తపస్సిద్ధి పొందిన ప్రదేశం ఉంటుంది. ఏటా బాబా జయంతి (ఆగస్టు 30), గురు పౌర్ణమి, మహాశివరాత్రి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు ఇక్కడికి తరలి వస్తారు.

## కొత్తగా: కునుకులో
# కదలిక లేదిక



దూర ప్రయాణాల్లో కునుకమ్మ ఇట్టే దరి చేరుతుంది. అలా నిద్రలోకి జారుకోగానే.. తల పక్కకు ఒరుగుతుంది.. చప్పున మెలకువ వచ్చేస్తుంది. పోనీ కాసేపు భుజం వాలుద్దామనుకుంటే.. పక్కసీట్లో అపరిచితుడు కన్నెర్ర చేస్తుంటాడు. ఆ సీట్లో స్నేహితుడున్నా.. ఇంట్లోవాళ్లున్నా.. కస్సుబుస్సులు తప్పవు. ప్రయాణం పూర్తయ్యే సరికి చాలీచాలని నిద్రతో తలపట్టేసినట్టు అవుతుంది. ఈ సమస్యకు పరిష్కారం హెడ్‌రెస్ట్ కవర్. కారులో, బస్సులో, విమానంలో దీన్ని వాడుకోవచ్చు. సీటుకు దీనిని అమర్చి అందులో తల దూర్చితే సరి. తల ఏ పక్కకు ఒరిగినా.. పట్టు జారకుండా చేస్తుంది. దీంతో ఏ కదలిక లేకుండా కునుకు తీసేయొచ్చు. కళ్లపై వెలుతురు పడకుండా కవర్ చేసుకోవచ్చు కూడా. ఆన్‌లైన్ మార్కెట్‌లో ఇవి దొరుకుతున్నాయి. ధర రూ.500 నుంచి మొదలవుతోంది.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
సోమవారం 13 అక్టోబర్2025

# మహానంది ఆలయంలోని కోనేరు ప్రత్యేకత.. రహస్యాన్ని తెలుసుకునేందుకు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు..

దేవస్దానం వెనుక వైపు ఉన్న నల్లమల కొండల నుంచి వచ్చే నీరు ఆలయ గర్భగుడిలోని శ్రీ మహానందీశ్వర స్వామి విగ్రహం కిందనుండి నుంచి నీరుగా ప్రవహిస్తూ రుద్రగుండం కొనేరులోకి, అక్కడి నుంచి బ్రహ్మ, విష్ణు గుండం కొనేరులోకి ఆ తర్వాత మహానంది చుట్టుప్రక్కల గల వందల ఎకరాల పంటపొలాలకు నీరు ప్రవహిస్తుంది. అంతే కాకుండా మహానంది క్షేత్రంలో ఎక్కడైన పది అడుగుల లోతులోనే నీటి ఊటలు పడటం విశేషం. %ూాఅంస్త్రతీఖు ూాతీఖుంవంష్ట్ర%: మహానంది ఆలయంలోని కోనేరు ప్రత్యేకత.. రహస్యాన్ని తెలుసుకునేందుకు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు..కర్నూలు, అక్టోబర్06బీ శైవ క్షేత్రాలలో అత్యంత ప్రసిద్ధి చెందిన మహానంది ఆలయ కోనేరు పై ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు జరుగుతున్నాయి ఏ సీజన్ అయినా సరే ఒకే లెవెల్లో కొన్ని వందల దశాబ్దాల నుంచి నీటి ప్రవాహంలో ఏమాత్రం తేడా లేదు నీరు కూడా స్వచ్ఛంగా ఉండటం, కొన్ని వందల ఎకరాలకు నీరు లభిస్తుండటం, నీటి దారులు ఎక్కడి నుంచి వస్తున్నాయో కూడా తెలియకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది అందుకే మహానంది కోనేరులో స్నానం ఆచరించేందుకు దేశం నలుమూలల నుంచి భక్తులు తరలి వస్తున్నారు

శ్రీ మహానంది క్షేత్రంలో ఎండాకాలం అయిన వాన కాలం అయిన ఏ కాలం అయిన నీటి ప్రవాహం ఒకే విధంగా ఉబ్ వుండటం ఇక్కడ విశేషం.అందుకే ఈ ఆలయానికి తీర్థ క్షేత్రం అని పేరు కలదు. ఈ క్షేత్రంలోని నీరు ఐదుదారలుగా నితగయ ప్రవహిస్తూ ఉంటుందని స్కందపురాణంలో చెప్పినట్లు ప్రదాన అర్చకులు చెబుతున్నారు.క్షేత్రంలోని కోనేరులో స్నానం చేస్తే అహ్లాదంతో పాటు అనారోగ్యాలు కూడా తొలిగి పోతాయని ప్రచారం కూడా స్దానికంగా పెద్ద ప్రచారం జరుగుతుంది.

దేవస్దానం వెనుక వైపు ఉన్న నల్లమల కొండల నుంచి వచ్చే నీరు ఆలయ గర్భగుడిలోని శ్రీ మహానందీశ్వర స్వామి విగ్రహం కిందనుండి నుంచి నీరుగా ప్రవహిస్తూ రుద్రగుండం కొనేరులోకి, అక్కడి నుంచి బ్రహ్మ, విష్ణు గుండం కొనేరులోకి ఆ తర్వాత మహానంది చుట్టుప్రక్కల గల వందల ఎకరాల పంటపొలాలకు నీరు ప్రవహిస్తుంది. అంతే కాకుండా మహానంది క్షేత్రంలో ఎక్కడైన పది అడుగుల లోతులోనే నీటి ఊటలు పడటం విశేషం. ఈ నీరు ఎక్కడి నుంచి వస్తూంది ,ఎలా వస్తూంది అనే విషయం ఇప్పటికీ రహస్యంగా ఇక్కడి ప్రాంత ప్రజలు చెప్పుకుంటుంటారు.ఎక్కడి నుంచి ఈ ప్రవాహం మొదలౌతుంది అని తెలుసుకోడాని అనేక మంది అనేక ప్రయత్నాలు చేశారు కాని ఎలాంటి ఆధారాలు ఇప్పటి వరకి లభించలేదు.ఇరవై రెండు సంవత్సరాల క్రితం ప్రముఖ ఛానల్ అయిన నేషనల్ జియోగ్రాఫి ఛానల్ వారు నీటి రహస్యం ఛేధించడానికి ప్రయత్నించి విఫలం అయ్యారని తెలుస్తుంది.

కోనేరులలో ఉండే నీరు ఎంతో స్వచ్ఛంగా ఉండటంతో పాటు నీటిలో ఔషదగుణాలు కూడా ఉన్నాయనేది చరిత్రకారులు చెబుతున్న మాట.నీటిలో నుంచి చూస్తే క్రింద ఉన్న ఇసుక రాళ్ళు స్పష్టంగా కనిపిస్తూండటం ఇక్కడ గమనించ వచ్చు.ఈ నీళ్ళలో భక్తుల అభరణాలు మిస్ అయిన సందర్భాలలో ఆలయ సిబ్బంది కొద్ది నిమిషాల్లో నీటిలో గుర్తించి బాదితులకు ఇచ్చే వారు.

నల్లమల అటవి ప్రకృతి అందాల మద్య ఎంతో అహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న ఈ దేవాలయం సందర్శించడానికి అనేక మంది భక్తులు నిత్యం వస్తూ ఉంటారు.మహానంది క్షేత్రంకు ఎపి తెలంగాణ తో పాటు మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు నుంచి భక్తులు అనేక మంది నిత్యం వస్తూ ఉంటారు.క్షేత్రంకు రావటానికి నంద్యాల,కర్నూలు నుంచి బస్సు సౌకర్యం ఉండటంతో క్షేత్రంకు భక్తుల రద్దీ పెరుగుతుంది.



# ఇంట్లో ఈ వస్తువులు ఉన్నాయా.? వెంటనే తీసి బయట పడేయండి..








ఇంట్లో కొన్ని వస్తువులు పెట్టుకుంటే ఎలాగైతే వాస్తు దోషాల నివారణ జరుగుతుందో, అలాగే కొన్ని వస్తువులు ఉంటే కష్టాలు ఎదుర్కోక తప్పదని వాస్తు పండితులు చెబుతున్నార. కొన్ని వస్తువుల వల్ల ఇంట్లో కుటుంబ సభ్యుల్లో సఖ్యత తగ్గడం, నిత్యం ఏదో ఒక గొడవ, మానసిక ఆనందం దూరమవడం వంటి సమస్యలు వెంటాడుతాయని హెచ్చరిస్తున్నారు. ఇంతకీ ఇంట్లో ఉంచకూడని ఆ వస్తువులు ఏంటి.? వాటి వల్ల ఎలాంటి నష్టాలు కలుగుతాయో

ఇంట్లో ఉండే వారు మానసిక, శారీరక ఆరోగ్యంపై వాస్తు ప్రభావం చూపుతుందని నమ్మేవారు మనలో చాలా మంది ఉంటార. వాస్తు శాస్త్రంలో ఇలాంటి ఎన్నో విషయాలను ప్రస్తావించారు. అయితే వాస్తు అనేది కేవలం ఇంటి నిర్మాణంలోనే కాకుండా ఇంట్లో ఉండే వస్తువుల విషయంలోనూ ఉంటుందని వాస్తు నిపుణులు చెబుతున్నారు.ఇంట్లో కొన్ని వస్తువులు పెట్టుకుంటే ఎలాగైతే వాస్తు దోషాల నివారణ జరుగుతుందో, అలాగే కొన్ని వస్తువులు ఉంటే కష్టాలు ఎదుర్కోక తప్పదని వాస్తు పండితులు చెబుతున్నార. కొన్ని వస్తువుల వల్ల ఇంట్లో కుటుంబ సభ్యుల్లో సఖ్యత తగ్గడం, నిత్యం ఏదో ఒక గొడవ, మానసిక ఆనందం దూరమవడం వంటి సమస్యలు వెంటాడుతాయని హెచ్చరిస్తున్నారు. ఇంతకీ ఇంట్లో ఉంచకూడని ఆ వస్తువులు ఏంటి.? వాటి వల్ల ఎలాంటి నష్టాలు కలుగుతాయో ఇప్పుడు చూద్దాంమనలో చాలా మంది ఇంట్లో విరిగిన దేవుని విగ్రహాలను అలాగే ఉంచుతాం. పూజా గది వరకు అయితే తొలగిస్తుండొచ్చు కానీ. హాల్‌లో గోడకు వేసే దేవుడి సీనరీలకు గురించి పెద్దగా పట్టించుకోరు. అవి ఎలాగైనా పట్టించుకోము. అయితే దేవతా రూపాలున్నా ఓ విగ్రహం కానీ, ఫొటోలు చిరిగినా.. విరిగినా వెంటనే తొలగించాలని చెబుతున్నారు. ఇలాంటి వాటిని ఇంట్లో పెట్టుకుంటే ఆర్థిక సమస్యలు వెంటాడుతాయని చెబుతున్నారు.పాత న్యూస్ పేపర్లు ఇంట్లో ఉండడం సర్వ సాధారణమైన విషయం. అయితే లెక్కకు మించి పేపర్ కుప్పను ఎట్టి పరిస్థితుల్లో ఇంట్లో ఉంచుకోకూడదని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ఎప్పటి పత్రికలను అప్పుడు అమ్మేయాలని చెబుతున్నారు. దుమ్ముధూళితో పేరుకుపోయిన న్యూస్ పేపర్స్ ఇంట్లో నెగిటివ్ ఎనర్జీకి కారణమవుతుందని చెబుతున్నారు.చూడ్డానికి వెరైటీగా ఉంటుందని కొందరు ఇంట్లో బ్రహమ్మజెముడు లాంటి ముళ్ల మొక్కను పెంచుకుంటుంటారు. అయితే ఇది ఏమాత్రం మంచిది కాదని, ఇలాంటి మొక్కలు ఇంట్లో ఉంటే వెంటనే తొలగించాలని వాస్తు పండితులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా ఇంటి లోపల ఇలాంటి మొక్కలు పెంచితే.. జీవితంలో ప్రతికూల పరిస్థితులు ఎదుర్కోక తప్పదని చెబుతున్నారు. ఇక వాస్తు శాస్త్ర ప్రకారం ఇంట్లో విరిగిన తాళాన్ని ఉంచుకోకూడదని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ఇలా పనిచేయని, విరిపోయిన తాళం ఇంట్లో ఉంటే.. జీవితంలో సమస్యలు, అడ్డంకులు ఏర్పడుతాయని, కెరీర్‌కు ఆటంకం ఏర్పడుతుందని చెబుతున్నారు.

ఇక ఇంట్లో ఎట్టి పరిస్థితుల్లో పనిచేయని గడియారం ఉంచకూడదని నిపుణులు చెబుతున్నారు. ఆగిపోయిన వాచ్ నిశ్చలతకు చిహ్నంగా పరిగణిస్తారు. కాబట్టి ఇంట్లో ఉన్న ప్రతీ గడియారం కచ్చితంగా నడిచేలా చూసుకోవాలని వాస్తు నిపుణులు చెబుతున్నారు.

నోట్: పైన తెలిపిన విషయాలు వాస్తు శాస్త్రాలు, కొందరు వాస్తు నిపుణులు చెప్పిన అభిప్రాయాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటికి ఎలాంటి శాస్త్రీయ ఆధారాలకు సంబంధించి టీవీ9 ఎలాంటి బాధ్యత తీసుకోదని రీడర్స్ గమనించాలి.

# ఈ సంకేతాలు మీకు పదేపదే కనిపిస్తున్నాయా.. శివయ్య మీకు పరీక్ష పెడుతున్నట్లు



కొంత మంది ఎంత కష్టపడి పని చేసినా అందుకు తగిన ఫలితం దక్కదు. అంతేకాదు శక్తికి మించి కష్టపడి పనిచేసినప్పటికీ కోరుకున్నది పొందలేరు. అంతేకాదు జీవితంలో దుఃఖం కలుగుతుంది. కష్టాలు ఎదురవుతాయి. అటువంటి సమయంలో దేవుడిని తలచుకుంటాం.. దేవుడు ఎందుకు ఇంత దుఃఖాన్ని ఇస్తున్నాడని తప్పకుండా తలచుకుంటాం. అయితే కొన్ని సంకేతాలు మనకు కనిపిస్తుంటే మిమ్మల్ని దేవుడు పరీక్షిస్తున్నాడని అర్ధం. %జీవితంలో కష్టాలు వచ్చినప్పుడు, దేవుడు మనకు ఇన్ని సమస్యలు ఎందుకు ఇస్తున్నాడని ప్రజలు ప్రశ్నించడం ప్రారంభిస్తారు. కానీ శివుడు మిమ్మల్ని పరీక్షిస్తున్నాడని సూచించే కొన్ని సంకేతాలు ఇవే అని చాలా కొద్ది మందికి మాత్రమే తెలుసు.

జీవితంలో కష్టాలు వచ్చినప్పుడు, దేవుడు మనకు ఇన్ని సమస్యలు ఎందుకు ఇస్తున్నాడని ప్రజలు ప్రశ్నించడం ప్రారంభిస్తారు. కానీ శివుడు మిమ్మల్ని పరీక్షిస్తున్నాడని సూచించే కొన్ని సంకేతాలు ఇవే అని చాలా కొద్ది మందికి మాత్రమే తెలుసు.

హిందూ మత విశ్వాసాల ప్రకారం కొన్నిసార్లు భక్తులు బలవంతులు అయ్యేందుకు.. కష్ట సుఖాలను తట్టుకుని జీవించేందుకు దేవుడు పరీక్షలు పెడతాడు. అదే సమయంలో శివుడు కూడా కర్మల ప్రకారం పరీక్షలను పెడతాడు. భక్తుడి భక్తి, విశ్వాసాన్ని పరీక్షించడానికి శివయ్య పరీక్షలు పెడతాడని నమ్ముతారు.

హిందూ మత విశ్వాసాల ప్రకారం కొన్నిసార్లు భక్తులు బలవంతులు అయ్యేందుకు.. కష్ట సుఖాలను తట్టుకుని జీవించేందుకు దేవుడు పరీక్షలు పెడతాడు. అదే సమయంలో శివుడు కూడా కర్మల ప్రకారం పరీక్షలను పెడతాడు. భక్తుడి భక్తి, విశ్వాసాన్ని పరీక్షించడానికి శివయ్య పరీక్షలు పెడతాడని నమ్ముతారు.

జీవితంలో అకస్మాత్తుగా చాలా ఇబ్బందులు, సవాళ్లు లేదా అసాధారణ సంఘటనలు సంభవిస్తుంటే.. అది శివుడు మిమ్మల్ని పరీక్షిస్తున్నాడనడానికి సంకేతం కావచ్చు. అటువంటి పరిస్థితిలో కష్ట నష్టాలను తట్టుకుని.. సహనం వహించి.. భోలాశంకరుడి అనుగ్రహం కోసం పూజించాలి.

# కుజ దోష నివారణకు మంగళవారం ఉపవాస దీక్ష, పూజ విధానం ఏమిటంటే?



ఎవరైనా కుజ దోషంతో బాధపడుతున్నట్లయితే.. దోష నివారణకు మంగళవారం ఉపవాసం ఉండడం వలన ప్రయోజనకరంగా ఉంటుందని నమ్ముతారు. హనుమంతుడిని నిష్టతో పూజిస్తే మంగళ దోషం తొలగిపోతుంది. ఎవరి ఇంట్లోనైనా ఆర్థిక సంక్షోభం తలెత్తినా.. అప్పుల భారంతో ఇబ్బందులు పడుతున్నా మంగళవారం ఉపవాసం ఉండాలి. ఉపవాసం చేయడం వల్ల ఆర్థిక సమస్యలు దూరమవుతాయి. మంగళవారం ఉపవాసం ఉండటం వల్ల వైవాహిక జీవితంలోని సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.మంగళవారం హనుమంతుడికి అంకితం చేయబడింది. ఈ రోజున ఉపవాసం, పూజలు చేయడం ద్వారావ్ బజరంగబలి ఆశీర్వాదం పొందవచ్చు అని భక్తుల నమ్మకం. ప్రతిరోజూ హనుమంతుడిని పూజించినప్పటికీ, మంగళవారం రోజున చేసే హనుమంతుని ఆరాధనకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. శనిదోషం ఉన్నవారు మంగళవారం ఉపవాసం ఉంటే శనిదోషం తొలగిపోతుందని విశ్వాసం.

## మంగళవారం ఉపవాసం వల్ల కలిగే ప్రయోజనాలు

ఎవరైనా కుజ దోషంతో బాధపడుతున్నట్లయితే.. దోష నివారణకు మంగళవారం ఉపవాసం ఉండడం వలన ప్రయోజనకరంగా ఉంటుందని నమ్ముతారు. హనుమంతుడిని నిష్టతో పూజిస్తే మంగళ దోషం తొలగిపోతుంది. ఎవరి ఇంట్లోనైనా ఆర్థిక సంక్షోభం తలెత్తినా.. అప్పుల భారంతో ఇబ్బందులు పడుతున్నా మంగళవారం ఉపవాసం ఉండాలి. ఉపవాసం చేయడం వల్ల ఆర్థిక సమస్యలు దూరమవుతాయి. మంగళవారం ఉపవాసం ఉండటం వల్ల వైవాహిక జీవితంలోని సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. హనుమంతుడిని సంకట మోచనుడు అని పిలుస్తారు. అందుకే మంగళవారం హనుమంతుడిని పూజించి ఉపవాసాన్ని పాటించడం ద్వారా అన్ని రకాల కష్టాలు తొలగిపోతాయని విశ్వాసం.

## ఉపవాస దీక్ష ఎలా చేపట్టాలంటే

ఏ నెలలోనైనా శుక్ల పక్షంలోని మొదటి మంగళవారం నుండి మంగళవారం ఉపవాస దీక్ష ప్రారంభించవచ్చు, 21 రోజుల పాటు ఉపవాసం చేయడం అత్యంత ఫలవంతం. 21 రోజుల పాటు ఉపవాసం ఉండటం వల్ల కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు. మంగళవారం రోజున హనుమాన్ చాలీసా పఠించడం శుభప్రదంగా పరిగణించబడుతుంది. అంతేకాదు మంగళవారం నాడు బజరంగ బాన్, సుందర కాండను పఠించడం కూడా శుభప్రదంగా పరిగణించబడుతుంది.

## మంగళవారం పూజ విధానం ఏమిటి?

మంగళవారం రోజున బ్రహ్మ ముహూర్తంలో నిద్రలేచి స్నానం చేసి సూర్య భగవానుడికి అర్ఘ్యం సమర్పించి ఉపవాస దీక్ష మొదలు పెట్టండి. ఇంటి ఈశాన్య మూలలో ఒక పీఠాన్ని ఎర్రటి వస్త్రాన్ని పరచి, హనుమంతుడి చిత్రాన్ని ఉంచాలి. హనుమంతునితో పాటు సీతారాములను పూజించడం ద్వారా ఎవరైనా ఉపవాస ఫలితాలు త్వరగా పొందుతారు. నైవేద్యంలో భాగంగా బూందీ లడ్డూలను నైవేద్యంగా సమర్పించాలి. నైవేద్యం పెట్టె ఆహారంలో తులసి ఆకులను వేయడం అత్యంత ఫలవంతం.

బజరంగ బలికి తులసి ఆకులంటే చాలా ఇష్టమని విశ్వాసం. పూజ సమయంలో సింధూరాన్ని సమర్పించండి. అంతేకాదు పూజలో బజరంగ బలికి ఎర్రటి పువ్వులు సమర్పించండి. పూజ సమయంలో హనుమాన్ చాలీసా తప్పకుండా చదవండి. పూజ చేసి, ఆరతి ఇచ్చి అనంతరం అందరికీ ప్రసాదం పంచిపెట్టండి. సాయంత్రం కూడా మరోసారి బజరంగబలిని పూజించి, ఆరతి ఇచ్చి తర్వాత సాయంత్రం స్వీట్ తో కూడిన భోజనం చేయవచ్చు.

**మరిన్ని ఆధ్యాత్మిక వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..**

గమనిక: పైన పేర్కొన్న అంశాలను మత గ్రంథాల ఆధారంగా ప్రజల సాధారణ ఆసక్తులను దృష్టిలో ఉంచుకుని ఇవ్వడం జరిగింది. దీనిని టీవీ9 తెలుగు ధృవీకరించడం లేదు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సోమవారం 13 అక్టోబర్ 2025

# ప్రభుత్వ భూమి కాపాడలేకపోతున్న మున్సిపల్ అధికారులు

-నాగారం బాలాజీ స్వీట్ హౌస్ 100 గజాలు కబ్జా
- కోటి రూపాయల ప్రభుత్వ భూమిని కాపాడలేకపోతున్న మున్సిపల్ అధికారులు
-అక్రమ కబ్జాదారులకు కొమ్ముకాస్తున్న మున్సిపల్ అధికారులు
- మున్సిపల్ అధికారులకు పెద్ద మొత్తంలో మూడుపులు ముట్టాయి అన్న శ్రీనాథ్ గౌడ్
- ప్రభుత్వ భూమి కాపడలేని హైడ్రా అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం













నాగారం(ప్రశ్న న్యూస్) నాగారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ స్వీట్ హౌస్ భవన స్థలంలో 100 గజాల ప్రభుత్వ స్థలం ఉందని సంబంధిత రెవెన్యూ అధికారులు సర్వే చేసి ఇచ్చిన 100 గజాలను ఆధీనంలోకి తీసుకొని మున్సిపల్ అధికారులు అంతంత మాత్రం చర్యలు తీసుకున్న హైడ్రా అధికారులు అంటున్న శ్రీనాథ్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనాథ్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ నాగారం మున్సిపల్ పరిధిలోని రాఘవేంద్ర హొటల్ ఎదురుగా ఉన్నటువంటి బాలాజీ స్వీట్ హౌస్ సర్వే నంబర్ 354 ఇది ప్రభుత్వ స్థలం అనేసి గతంలో మండల గిర్దవారు సర్వేయర్ తేది. అక్టోబర్ 22 2024 నాడు సర్వే చేసినటువంటి ధ్రువీకరణ పత్రమును అడిగినటువంటి సీనియర్ నాయకులు శ్రీనాథ్ గౌడు కు ఇవ్వడం జరిగిందని దానిని మున్సిపల్ అధికారులకు హైడ్రా అధికారులకు 100 గజాల ప్రభుత్వ స్థలమును ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని వినతి పత్రాలను ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం మీడియాకు ఆ పత్రాలను ఇవ్వడంతో పలు పత్రికలలో ప్రచురితం కావడం జరిగిందని అనంతరం మున్సిపల్ అధికారులు హైడ్రా అధికారులు కలిసి బాలాజీ స్వీట్ హౌస్ పాత భవనంపై కొత్తగా రెండు అంతస్తులు వేయగా అందులో నాలుగో అంతస్థును కూల్చడం జరిగిందని, మూడవ అంతస్తు వదలడంతో మూడో అంతస్తును కొద్దికొద్దిగా అక్రమంగా పూర్తి చేస్తున్నాడని ఆయన తెలిపారు. ఈ బాలాజీ స్వీట్ హౌస్ లో 100 గజాల ప్రభుత్వ స్థలమును తీసుకోపోగా మూడవ అంతస్తు కట్టడాలు కడుతుంటే అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఈసీఐఎల్ నుండి కీసరకు వెళ్లే ప్రధాన రహదారిలో ఉందని ఈ ప్రభుత్వ స్థలం సుమారు కోటి రూపాయలు విలువ చేస్తుందని గజం లక్ష రూపాయల చొప్పున పలుకుతుందని కోటి రూపాయల ప్రభుత్వ స్థలమును ఎందుకు వదిలేస్తున్నారని స్థానిక అధికారులను హైడ్రా అధికారులను ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా హైడ్రా అధికారులు స్థానిక మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కమిషనర్ చొరవ చూపి 100 గజాల ప్రభుత్వ స్థలమును అధీనంలోకి తీసుకొని అక్రమంగా నిర్మిస్తున్న భవనమును కూల్చాలని ఆయన అధికారులను కోరారు. అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోనట్లయితే అధికారులు చర్యలు తీసుకునేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని మునిసిపల్ ఆఫీస్ ఎదుట ధర్నాకు దిగుతామని ఆయన మీడియాకు తెలిపారు.

## తోటి మిత్రునికి దాతలు సహకారంతో 1.50లక్షలు అందజేసిన నజీర్ పాషా, వీరబాబు..



తల్లాడ, అక్టోబర్ 12 (ప్రజాన్యూస్): తన తోటి మిత్రునికి ఆపద వస్తే ఆ కుటుంబానికి అండగా ఉండి దాతల సహకారంతో అన్నారుగూడెం గ్రామానికి చెందిన షేక్. నజీర్ పాషా తోటి మిత్రులు గ్రానైట్ అసోసియేషన్ మెంబర్స్ ఆదుకున్నారు. ఖమ్మం పాకబండ బజారుకు చెందిన సందా సతీష్ వినాయక చవితి నిమజ్జన వేడుకల్లో భాగంగా వినాయక విగ్రహం ప్రమాదవశాత్తు అతనిపై పడటంతో వెన్నెముక విరిగింది. షేక్ నజీర్ పాషా, రేగళ్ల వీరబాబు ఖమ్మంలోని ప్రముఖ గ్రానైట్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సతీష్, నజీర్, వీరబాబు మంచి స్నేహితులు . దీంతో ప్రమాదవశాత్తు ఆయన వెన్నెముక విరిగిపోవడంతో స్నేహితుని ఆర్థిక పరిస్థితిని చూసి వారి తోటి సహచరులతో కలిసి దాతల సహకారంతో ఆ కుటుంబానికి అండగా ఉన్నారు. వెన్నెముకకు సుమారు 5 లక్షలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పడంతో అన్నారుగూడెం గ్రామానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు, ఖమ్మం గ్రానైట్ అసోసియేషన్ సభ్యులు, మార్కర్లు, తదితర తన స్నేహితులందరి నుండి 1.50 లక్షలు వసూలు చేసి ఆ కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా ఆదివారం నగదును మిత్రునికి అందించారు. ఆపత్కాలంలో ఆదుకున్న ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## బాణాసంచా విక్రయాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

### జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు,



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) దీపావళి పండుగ సందర్భంగా మెదక్ జిల్లా పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు నెలకొల్పదలచిన వ్యాపారులు తమ తమ సంబంధిత సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయంలో ధరఖాస్తు చేసుకొని ముందస్తుగా అనుమతి పొందవలసిందిగా జిల్లా పోలీస్ అధికారి శ్రీ డీ.వి. శ్రీనివాసరావు, తెలిపారు.దీనికి సంబంధించిన ఇతర వివరాలు మరియు మార్గదర్శకాలు కోసం సంబంధిత సబ్ డివిజనల్ పోలీస్ అధికారిని సంప్రదించవలసిందిగా కోరారు.అలాగే ఎటువంటి అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలు నెలకొల్పిన వారు పట్ల %జుఞజూశ్రీశీంఅజవం చాష్ -% 1884 మరియు %=బశ్రీవం -% 1933 (సవరణ 2008) ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.టపాకాయల దుకాణాదారులు తప్పక పాటించవలసిన నిబంధనలు టపాకాయల దుకాణాలు ఖాళీ ప్రదేశాలలో మాత్రమే నెలకొల్పాలి.ఆ ప్రదేశానికి సంబంధించి %చీూజ% సర్టిఫికేట్ తప్పనిసరిగా పొందాలి.ఒక క్లస్టర్లో 50 షాపులకు మించరాదు. జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలలో, కళ్యాణ మండపాలు లేదా సమావేశ కేంద్రాలలో టపాకాయల షాపులు ఏర్పాటు చేయరాదు.తాత్కాలిక టపాకాయల షాపుల్లో అగ్నికి సంబంధించిన భద్రతా చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలి.పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తును సంబంధిత డి.ఎస్.పి కార్యాలయంలో సమర్పించాలి.

## నిర్దేశిత వైద్య సేవలు ప్రజలకు సకాలంలో అందించాలి

### కొల్చారం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

### కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) నిర్దేశిత వైద్య సేవలు సకాలంలో ప్రజలకు అందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యాధికారులను ఆదేశించారు. కొల్చారం మండలం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆదివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్, సిబ్బంది హాజర పట్టిక , మందుల స్టాక్ రిజిస్టర్ఆసుపత్రి పరిసరాలు పరిశీలించి వైద్యాధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల కేసులు, వాటికి సంబంధించిన మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.దవాఖానలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా. సీజనల్ వ్యాధుల నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలి సాధారణ ప్రసవాలను ప్రోత్సహించేలా అవసరమైన చర్యలు చేపట్టారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఎల్లవేళలా వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణకు విశేష కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.
ఈ కార్యక్రమంలో వైద్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు అధికారుల అండ

-అవినీతి నీడలో అధికారులు
-అక్రమ నిర్మాణాల్లో అధికారుల వాటాలు ఎంత
- ఓజిలి లోసర్వత్ర విమర్శలు
-పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఆర్ అండ్ బి రోడ్డు వద్ద నిర్మాణాలు
- అధికారులకు సవాలుగా అక్రమ అక్రమ నిర్మాణాలు
-ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
-పత్రికల్లో కథనాలు వచ్చిన పాటించుకోని అధికారులు



ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు
-చోద్యం చూస్తున్న అధికారులు
-పక్కా నిర్మాణాలు చేపడుతున్న అక్రమార్కులు
- వాహనాల రాకపోకలకు ఇబ్బందులు
-పట్టించుకోని అధికారులు
[illegible]



ఓజిలి ( ప్రశ్న న్యూస్)అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు, కుమ్మక్కై అందినకాడికి దండుకుంటూ అక్రమాలను ప్రోత్సహిస్తున్నారు.ఓజిలి ఆర్టీసీ బస్టాండ్ మెయిన్‌రోడ్డుని ఆనుకుని రోడ్డుకు ఇరువైపులా అక్రమ నిర్మాణాలను అడ్డుకట్ట వేయడంలో యంత్రాంగం విఫలమవుతున్నది. కొందరి అధికారుల అండతో అక్రమార్కులు రెచ్చిపోతుండటంతో పుట్టగొడుగుల్లా నిర్మాణాలు నిర్మించి దుకాణాలు ఏర్పాటు చేస్తూ వెలుస్తున్నాయి.
ఓజిలి ఆర్టీసీ బస్టాండ్ మెయిన్‌రోడ్డుని ఆనుకుని రోడ్డుకు ఇరువైపులా కొంత కాలంగా యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.ఓజిలి ఆర్టీసీ బస్టాండ్ మెయిన్‌రోడ్డుని ఆనుకుని నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలుఅక్రమ నిర్మాణాల జాతర కొనసాగుతుంది. విచ్చల విడిగా నిర్మిస్తున్న ఈ నిర్మాణాలను అదుపు చేయడంలో ఆర్ అండ్ బి అధికారులు, రెవెన్యూ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు నిర్మించి దుకాణాలు ఏర్పాటు చేస్తుంటే అధికారులు మొద్దు నిద్ర వీడకపోవడంతో ఎడా పెడ చట్ట విరుద్ధంగా నిర్మిస్తూ అక్రమాలకు ఆజ్యం పోస్తున్నారు. అక్రమార్కులతో లాలూచి పడుతున్న అధికారులు ఎంతైనా కట్టుకోండి మాకు ఇచ్చేది ఇవ్వండి అంటూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న ట్లు సమాచారం.ఒకవైపు ప్రభుత్వం నూతన ఒరవడికి శ్రీకారం చుడుతూ అవినీతి అక్రమాలను అంతం చేసే విధంగా 'ప్రజా పాలన ' దిశగా అడుగులు వేయాలని జిల్లాస్థాయి అధికారులు ఆదేశాలతో సమీక్ష సమావేశాలు జరిపి చర్యలు తీసుకోవాలని కోరిన ఆర్ అండ్ బి , అధికారులు రెవెన్యూ అధికారులు మాత్రం ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు నిదర్శనమే ఓజిలి బస్టాండ్ వద్ద రోడ్డు ఇరువైపులా అక్రమంగా నిర్మాణాలు నిర్మించి దుకాణాలు నిర్మిస్తున్న ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పత్రికల్లో కథనాలు వస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేని రోడ్డుకి ఇరువైపు అక్రమ నిర్మాణాలు నిర్మించి కోట్ల రూపాయలు ప్రభుత్వాదానికి గండి కొడుతున్నారు. దీనికి విద్యుత్ అధికారులు ఆక్రమ నిర్మాణాలకు, దుకాణాలకు విద్యుత్తును అందిస్తున్నారు. యధేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. అధికారులు సమ్మతితోనే కొంతమంది వ్యాపారులు ఇష్టారాజ్యంగా రోడ్డు పక్కన స్థలాల్లో షాపులు నిర్మిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత కొంత కాలంగా ఇదే వ్యవహారం కొనసాగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా ఉన్నత అధికారులు స్పందించి ఈఅక్రమ నిర్మాణాలపై అడ్డుకట్టవేయాలని ప్రజలు కోరుతున్నాడు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588